


## భారత రత్నాలు

సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com


బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు 12



## ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ప్రిలిమినరీ

# సందిగ్ధం వదిలితే సంసిద్ధం...!







DSC



ఉద్యోగ సమాచారం

GENERAL ENGLISH ★ కరెంట్ అఫైర్స్ ★ INTER ECONOMICS



ప్రాచీన భారతదేశచరిత్ర



AP బడ్జెట్ TS
2024-25



భారతీయ సమాజం

## ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ప్రిలిమినరీ

# సందిగ్ధం వదిలితే సంసిద్ధం...!

**పదిమందికి సంక్షేమం చేయడానికి పడే కష్టం ఊరకనే పోదు. ఇప్పుడు మీరు ప్రిపరేషన్ యజ్ఞంలో ఇదే చేస్తున్నారు. ఇపుడు మీరు చేస్తోన్న ప్రిపరేషన్ మీ కొరకే కాదు, మీ కుటుంబం ఉన్నత జీవనం కొరకు మరియు అంతకన్నా మించి సమాజం సంక్షేమం కొరకు కూడా. ఈ రోజున మీరు కళ్ళు కాయలు కాచేలాగ చదువుతున్నారు. అంటే మీ లక్ష్యం ఎంత బలంగా ఉందో చెప్పగలం.**

కాలం చాలా గొప్పది. ఎంత గొప్పదంటే మీరెంతగానో ఎదగడానికి ఒక కాన్వాస్‌ను అది ఏర్పరుస్తుంది. ఈ కాన్వాస్‌పై మీరెంతగా కష్టపడితే అంతగా రాణించవచ్చు. మీకు అడ్డు చెప్పేవారు ఇక్కడ ఎవరూ ఉండరు. కావలసింది మీలోని అంతర్గత శక్తులను బయటకు తీసి వాడడమే. చాలామంది గొప్పవాళ్ళు చెప్పేదేమంటే కష్టసమయంలోనే అంతర్గత శక్తులు వాటంతటకి అవే బయటపడి మనలను కష్టాల నుండి బయట వేస్తాయి. ఇప్పుడు గ్రూప్స్‌కి ప్రిపేరవుతున్న వారికి కూడా ఇదే జరుగుతుంది. ప్రిపరేషన్‌కి సమయం స్వల్పంగా ఉంది. అయినా పోరాడుతున్నారు. ఇదొకరకంగా కత్తి యుద్ధమే. పద్మవ్యూహం అనే ప్రిలిమినరీ పరీక్షలో ఉన్నాం. ఖచ్చితంగా దీనినుండి బయటపడాలి. పడి తీరాలి. వేరే మార్గం లేదు. మనకున్న ఏకైక మార్గం ప్రిపేర్ కావటమే. ఎంతగా అంటే సబ్జక్టు శక్తులను సమీకరించుకోవటం.


**ప్రయత్నం ముఖ్యం...**

కొన్ని కొన్ని సమయాలలో కొన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కొంత తాత్కాలికంగా టెన్షన్ పడినప్పటికీ మనం అనుకున్న గోల్‌ని రీచ్ కాగలుగుతాము. మనకి అప్పుడప్పుడు ఎస్సై సెలక్షన్స్ జరుగుతుంటాయి. దానిలో రన్నింగ్ ఈవెంట్ ఉంటుంది. శారీరక శక్తులన్నీ కూడగట్టి పరుగెడతాం. చివరలో టార్గెట్ రీచ్ అయ్యే సమీపంలో అతిసమీపంలో కొద్ది దూరంలో కూలి పోతాం. కానీ మీ వీర ప్రయత్నానికి అక్కడి పర్యవేక్షకులు ఒక్కోసారి మీకు చేయూత ఇచ్చి లాక్కొని వెళ్ళిపోవచ్చు. ఇక్కడ మీ ప్రయత్నం ముఖ్యం.

**అందుకనే ప్రిలిమినరీ పరీక్షను మీరు రాసి తీరాలి....**

చాలామంది సామాజిక మాధ్యమాల్లో చెపుతున్నారు.. ప్రిపరేషన్ చివరినాటికి చాలామంది మిగలరు, చేతులెత్తేస్తారని నా అభిప్రాయం ప్రకారం పరీక్ష రాయండి. ఖచ్చితంగా రాయండి. ప్రిపరేషన్ అనేది చదవడం వల్లే జరగదు. అది ముఖ్యమయినప్పటికీ ప్రిపరేషన్‌ను నిర్దేశించే అనేక అంశాలుంటాయి. గతంలో నేను మీకు ఎక్కడో చెప్పినట్టు ఇప్పుడు మీరు చేసేది ప్రిపరేషన్ అని పేరు పెట్టుకున్నా, మీ ప్రిపరేషన్ అనేది మీకు తెలియకుండా మీరు టెన్త్ క్లాస్ ఇంకా ఏడో తరగతి నుండి కూడా మీరు ప్రిపరేషన్ చేస్తూనే ఉంటారు. అక్కడినుండి జరిగే ప్రిపరేషన్‌లోని అనేక

**ఇప్పటికీ చాలామంది ఉద్యోగార్థుల్లో గ్రూప్-2 ప్రిలిమినరీ వాయిదా పడదా.....? వాయిదా పడితే బాగుంటుంది... అన్న అభిప్రాయం ఉన్నది. ప్రిపరేషన్‌కు టైం సరిపోలేదన్నది వీరి భావన. ఐతే మీ ప్రిపరేషన్ అనేది మీకు తెలియకుండా మీరు టెన్త్ క్లాస్ ఇంకా... ఏడో తరగతి నుండి కూడా మీరు ప్రిపరేషన్ చేస్తూనే ఉంటారు. అక్కడినుండి జరిగే ప్రిపరేషన్‌లోని అనేక అంశాలు మీకు ఇప్పుడు పోటీ పరీక్షల్లో గెలవడానికి ఉపయోగపడతాయి. అందుకనే ప్రిలిమినరీ పరీక్షను మీరు రాయాలి. .. రాసి తీరాలి. ..... మీరు మీ కష్టం చేయండి. ఫలితం ప్రకృతికి వదిలేయండి. కనీసం ప్రిలిమి నరీని దాటించుకోగలిగితే, మెయిన్స్‌కి చాలా చాలా సమయం ఉంటుంది. గ్రూప్-2 జాబ్ సాధించ వచ్చు..**



అంశాలు మీకు ఇప్పుడు పోటీ పరీక్షల్లో గెలవడానికి ఉపయోగపడతాయి. ఏడో తరగతి, ఇంటర్, డిగ్రీలలో చదివారు గదా. అందులోని అన్ని సబ్జెక్టుల్లోంచి ఇప్పుడు పోటీ పరీక్షల్లో కొన్ని ప్రశ్నలు ఖచ్చితంగా కనపడతాయి. అప్పుడు మీకు టీచర్ చెప్పినవి ఇప్పుడు ఇక్కడ ఖచ్చితంగా మీరు జవాబులు గుర్తించడానికి ఉపకరిస్తాయి. అందుకనే ప్రిలిమినరీ పరీక్షను మీరు రాయాలి. రాసి తీరాలి. ఆ! ఏం చదవలేదు, పరీక్ష రాయడం ఎందుకు? బస్సు ఛార్జీలు దండగ అనుకునే వారికి నేను చెప్పేది పరీక్ష రాయండి.

**ప్రిలిమ్స్ క్లియర్ చేయండి....**

ఎలాగొలా కష్టపడి ఈ గ్రూప్-2 ప్రిలిమినరీని గట్టెక్కించారంటే మెయిన్స్‌కి చాలా చాలా సమయం ఉంటుంది. కనీసంలో కనీసం మూడు నెలలు పైబడే ఉంటుంది. మూడు నెలలు, నాలుగు సబ్జెక్టులు హాయిగా చదువుకోవచ్చు. అందుకనే నేనంటాను కనీసం ప్రిలిమ్స్ క్లియర్ చేయండి. అందుకొరకు పరీక్ష రాయండి. ఒక ప్రయత్నం చేస్తే తప్పేముంది?

**లక్‌తో పాటు కనపడని కష్టం కూడా దాగి ఉంటుంది....**

ఒక్కోసారి జీవితం చప్పగా సాగుతోంది అనుకొని బాధపడుతుంటాం. కానీ జీవితంలో ఇలాంటి అద్భుతాలు ఉంటాయి. వాటిలో గవర్నమెంట్ కొలువు సాధన కూడా ఒకటి. సర్కారీ కొలువు సాధన కూడా జీవితంలో ఒక ఎచీవ్‌మెంట్ కదా! కొంతమంది అంటుంటారు.. అతను లేదా ఆమె ఎప్పుడు చూసినా కష్టపడుతుంటారు కానీ గోల్‌ని రీచ్ కాలేరు. కానీ ఇతను లేదా ఈమెను చూడండి. అలా పరీక్ష రాశాడు, ఇలా జాబ్ వచ్చింది అని. ఇక్కడ లక్‌తో పాటు అతనిలోని కనపడని కష్టం కూడా దాగి ఉంటుంది. అయితే ఇక్కడ ఈమె లేదా ఇతను ప్రాపర్‌గా చదివారు. పరీక్ష నుండి గట్టెక్కారు. స్థితి కూడా సహకరించింది. కనుక మీరు మీ కష్టం చేయండి. ఫలితం ప్రకృతికి వదిలేయండి.

**మోడల్ పేపర్స్ జాగ్రత్త :**

పరీక్ష పది రోజులు ఉందనంగా చాలామంది చెపుతారు మోడల్ టెస్టులుని పరిష్కరించమని. ఇలా చేయడం వలన మెదడు పదునెక్కుతుంది. పరీక్ష రాసే తీరు తెన్నులు తెలుస్తాయి. కానీ ఈ మోడల్ టెస్టుల్లో కొన్ని తెలియనివి ఉంటాయి. 150కి 150 తెలియాలని లేదు కదా! తెలియని ప్రశ్నలు కనబడినపుడు కంగారు పడవద్దు. ఎందుకంటే ఇప్పుడు మీరు చేసే ఈ మోడల్ టెస్టులకి, జరగబోయే ప్రిలిమినరీ టెస్టు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఐతే ఎగ్జాం సెంటర్‌లో టైమ్ మేనేజ్ మెంట్ కొరకు, ఓ.ఎమ్.ఆర్. షీట్ బబుల్ చేయడానికి కూడా మీకు ఈలాంటి మోడల్ పరీక్షలు ఉపయోగపడగలవు. అదేపనిగా మోడల్ పరీక్షలు చేయక, ఏవో ఒక మూడు లేదా నాలుగు పరీక్షలు రాసుకోండి. సాధ్యమయినన్ని ఎక్కువ పరీక్షలు పరిష్కరించటానికి బయలుదేరితే కన్ఫ్యూజన్ తప్పదు.

**గ్రూప్-2 ప్రిలిమినరీ వాయిదా పడదా?**

ఇప్పటికీ .... ఇప్పటికీ చాలామంది ఉద్యోగార్థుల్లో గ్రూప్-2 ప్రిలిమినరీ వాయిదా పడదా? వాయిదా పడితే బాగుంటుంది అన్న అభిప్రాయం ఉన్నది. ఇంకా 20 రోజులన్నా సమయం ఇస్తే సరిపోతుంది అన్న ఆందోళన పాపం పిల్లల్లో ఉంది. కానీ ఒకసారి వాయిదా పడితే మళ్ళీ జరగడానికి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అనుకూలించకపోవచ్చును. కనీసం ప్రిలిమినరీని దాటించుకోగలిగితే, మెయిన్స్ జరుగుతుందన్న అభిప్రాయం బలంగా ఉంటుంది. వచ్చే గవర్నమెంట్ ఏదయినా మెయిన్స్ ఖచ్చితంగా పెడతారు. ఒక గ్రూప్-2 జాబ్‌తో బయటపడతాం... పోరాడండి ...పోరాడండి.... పోరాట స్ఫూర్తితో చదవండి. దేవుడు అనుకూలిస్తాడు. దేవుడికి మనం నచ్చాలే కానీ దోసిళ్ళతో గాదు, గంగాళాలతో మనకు విజయాన్ని చేకూరుస్తాడు. చదువుతో పాటు దైవశక్తి అవసరం. ఈ దైవశక్తి మనకు మనోధైర్యాన్ని ఇస్తుంది.

**నోటిఫికేషన్‌లతో జాగర్త :**

ఎలక్షన్ అనేటప్పటికి అది ఏ గవర్నమెంట్ అయినా ఒక్కసారిగ నోటిఫికేషన్‌లను ఉద్యోగార్థులపై డంప్ చేసేస్తుంది. ఎలక్షన్ సీజన్, పరీక్షల సీజన్ రెండూ ఒకేసారి వచ్చేస్తాయి. ఐదేళ్ళలో ఎదురు చూసినవి ఒక్క నెలలో నోటిఫికేషన్‌లు వచ్చేస్తాయి. మనకు కంగారు ప్రారంభం అవుతుంది. ఇన్ని పరీక్షలు ఎలా రాయాలి? సమయం ఇవ్వరు. ప్రస్తుత సందిగ్ధతనే తీసుకుంటే ఒకపక్క గ్రూప్-2 ప్రిలిమినరీ, గ్రూప్-1 ప్రిలిమినరి, డి.వై.ఇ.ఓ. టెట్, డిఎస్సీ ఇలా ఒకేసారి నోటిఫికేషన్‌లు పిల్లలపై దాడి చేసాయి. ఒకరకమయిన గందరగోళ పరిస్థితులు. డిఎస్సీ నోటిఫికేషన్ రాదేమో అని ఉద్యోగార్థులందరూ గ్రూప్-2 మీదపడ్డారు. ప్రిలిమినరీ కొరకు శాయశక్తులు కూడదీసు కుంటు న్నారు. ఇదే సమయంలో టెట్ మరియు డిఎస్సీ నోటి ఫికేషన్స్ ఇచ్చి అత్యంత ఆశ్చర్యపరిచారు. గ్రూప్-2 ప్రిలిమినరీ చివరిదశ ప్రిపరేషన్‌లో ఉన్నవారిలో చాలామంది టెట్, డీఎస్సీలకు కూడా అర్హతలు కలిగి ఉన్నారు. కనుక మరి ఇలా మల్టిపుల్ ప్రిపరేషన్ ఎలా చేయాలి అని తలలు పట్టుకుంటు న్నారు.

**గ్రూప్-2 ప్రిలిమినరీనా.. డిఎస్సీనా..?**

నేను చెబుతాను చూడండి... మీరు ఏ మాత్రం కంగారు పడకుండా ముందు గ్రూప్-2 ప్రిలిమినరీ రాయండి. ముందు ఈ పరీక్షను నీట్‌గా రాయండి. ప్రిలిమినరీ పూర్తయ్యేవరకు మరో ఆలోచన చేయవద్దు. ఆ తర్వాత మీరు ఏదనుకుంటే అది చేద్దాం! ఓకేనా! టెట్, డిఎస్సీలు కూడా రాద్దురు గాని ముందు గ్రూప్-2 ప్రిలిమినరీ రాయండి. ఎట్టి పరిస్థితుల్లో కన్ఫ్యూజన్ వద్దు. పరిస్థితులు మీకు అనుగుణంగానే ఖచ్చితంగా అనుకూలిస్తాయి. ఒకదారి మూసుకుపోతే మరోదారి మీ కొరకు తప్పక తెరుచుకుంటుంది.

**మనం ఎదుర్కొనవల సినయుద్ధం జీవితం.... ఇందులో గెలవడానికి యుద్ధం చేయవలసిందే. గాయాలయినప్పటికీ యుద్ధం తప్పదు. ఎప్పుడయితే నీవు యుద్ధంలో గెలుస్తావో అది చరిత్ర.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## ఫిబ్రవరి 14 నుంచి గ్రూప్-2 ప్రిలిమినరీ హాల్ టికెట్‌లు... ఫిబ్రవరి 25నే పిలిమినరీ పరీక్ష

**ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION: VIJAYAWADA**

**WEB NOTE**

**DIRECT RECRUITMENT TO THE POST OF GROUP-II SERVICES.**
**NOTIFICATION NO.11/2023, Dated: 07/12/2023**
**(GENERAL/LIMITED RECRUITMENT)**


It is here by informed that the Screening Test (Objective type) to the Group-II Services recruitment is scheduled to be held on 25.02.2024 FN from 10.30 A.M to 1.00 P.M (General Studies and Mental ability) at 24 district centers. The hall tickets will be hosted on 14/02/2024 in the Commission's website (https://psc.ap.gov.in) for downloading. The candidates are hereby advised to download the Hall Tickets well in advance and go through the Guidelines and Instructions thereon. They should also ensure the location of the test centre allocated to him/her in advance, so as to reach the venue on time on the day of examination.

Date : 12/02/2024
Place : Vijayawada

Sd/-
Secretary

# ప్రాచీన భారతదేశ చరిత్ర ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ప్రాచీన భారత దేశ చరిత్రలో ఆసుపత్రులతో సంబంధం కల రాజెవరు?
   1. కనిష్కుడు 2. అశోకుడు
   3. చంద్రగుప్త మౌర్యుడు 4. బిందుసారుడు
2. ప్రాచీన భారతదేశ చరిత్రలో అతి సుదీర్ఘమైన రహదారి ఎక్కడ నుండి ఎక్కడికి వేయబడింది?
   1. పాటలీ పుత్రం నుండి పాండ్య రాజ్యం వరకు
   2. పాటలీపుత్రం నుండి తక్షశిల వరకు
   3. కశ్మీరం నుండి సువర్ణగిరి వరకు
   4. పైవేవీ కాకపోవచ్చు.
3. భారత దేశ చరిత్రలో మొదటి పట్టణీకరణ సింధూ లోయలో జరిగింది. కాగా రెండో పట్టణీకరణ జరిగిన ప్రాంతం ఏది?
   1. కావేరీ లోయ 2. గంగాలోయ
   3.మహానదిలోయ
   4.కృష్ణ మరియు తుంగభద్రలోయ
4. బూడిద రంగు చిత్రిత కుండల సంస్కృతి ఏ కాలానిది?
   1.తొలి వేదకాలం 2. మలి వేదకాలం
   3. సింధూకాలం 4. శాతవాహన కాలం
5. సింధు నాగరికతలో ముద్రికలు లభించని ఏకైక ప్రాంతం ఏది?
   1. ధొలవిరా 2. రూపార్
   3. ఆలంగీర్‌పూర్ 4. బన్వాలి
6. ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి?
   1. చంద్రగుప్తమౌర్యుడు-మెగస్తనీస్
   2. బిందుసారుడు-సెలికస్
   3. అశోకుడు-ఏంటి గోనస్ గానాటస్
   4. భాగభద్రుడు-హిలియోడోరస్
7. మౌర్యుల కాలం నాటి సుదర్శన తటాకం గురించి ఇది నిజం కాదు?
   1. ఇది సౌరాష్ట్రలో ఉంది
   2.దీనికి మరమత్తులు చేసిన గ్రీకు ఇంజనీరు షాతుషాస్ప
   3. దీని గురించి రుద్రదాముడి జునాగడ్ శాసనం చెపుతుంది.
   4. దీనికి గుప్తుల కుమార గుప్తుడు పునరుజ్జీవనం చేసెను.
8. గుప్తుల నాణేలను సరిపోల్చడానికి ప్రయత్నించండి? వీనిలో సరికానిదేది?
   1.మొదటిచంద్రగుప్తుడు-సింహంగుర్తున్న నాణేలు
   2. కుమార గుప్తుడు-నెమలి గుర్తున్న నాణేలు
   3. సముద్ర గుప్తుడు -గండ్ర గొడ్డలి గుర్తున్న నాణేలు
   4. రెండో చంద్రగుప్తుడు -పులి గుర్తున్న నాణేలు
9. మిళిందపన్హ ఏ ఇద్దరి మధ్య చర్చ (డిబెట్)?
   1. మీనాండర్-అశ్వసేన
   2. మీనాండర్-నాగసేన 3. మీనాండర్-ఉద్యోధన
   4.అలెగ్జాండర్-పురుషోత్తముడు
10. బ్రాహ్మణ రాజులయిన శుంగుల కాలంలో అభివృద్ధి చెందిన ఒకే ఒక్క బౌద్ధ స్థూపం ఏది?
    1. అమరావతి 2. గోలీ
    3. సాంచి 4. బార్హూత్
11. వీమాకాడ్ ఫైసిస్ రాజున్న వంశం ఏది?
    1. పార్థియన్లు 2. పహ్లావులు
    3. కుషాణులు 4. హూణులు
12. హర్షుడితో సంబంధం కలిగి ఉన్న వారిలో సరికాని జతను గుర్తించండి?
    1.ప్రభాకర వర్ధనుడు -తండ్రి
    2. గ్రహవర్మ - శత్రువు 3. భాస్కర వర్మ -శత్రువు
    4. గౌడ శశాంకుడు- శత్రువు
13.'భాండి' ఇతను మంత్రి. ఏ రాజు వద్ద ?
    1. అశోకుడు 2.కనిష్కుడు
    3. హర్షుడు 4. సముద్రగుప్తుడు
14. బోధి వృక్షానికి వీరు నష్టం కలిగించలేదు?
    1. తిష్య రక్షిత 2. గౌడ శశాంకుడు
    3. సముద్రగుప్తుడు 4. అశోకుడు
15. పదహారు మహాజనపదాలలో ఒక గణరాజ్యం వజ్జి. దీని రాజధాని వైశాలి. కాగా వైశాలీ లిచ్ఛవులు ప్రముఖంగా పేరొందినవారు. కాగా వైశాలి లిచ్ఛవుల దౌహిత్రిని(కుమార్తెను) ఈ కింది వారిలో ఒకరు పెండ్లాడలేదు?
    1. జ్ఞాత్రిక వంశానికి చెందిన సిద్ధార్థుడు
    2. హర్యాంక వంశానికి చెందిన బింబిసారుడు
    3. గుప్తవంశానికి చెందిన మొదటి చంద్రగుప్తుడు
    4. మౌర్య వంశానికి చెందిన మొదటి మౌర్య చంద్ర గుప్తుడు
16. మగధను ఏలిన రాజవంశాలలో వరుస క్రమాల్ని తెల పండి?
    1. బార్హ్వ ధృద- కణ్వ-శుంగ-మౌర్య
    2. బార్హ్వ ధృద - హర్యాంక- శిశునాగ- నంద
    3. కణ్వ-శుంగ-నంద-మౌర్య
    4. మౌర్య-శుంగ-నంద-హర్యాంక
17. అశోకుడు దేశ విదేశాలకు ధర్మ మహా మాత్రలను పంపినట్లు తెలియపరిచే శిలా శాసనం ఏది?
    1. ఐదవ శిలా శాసనం



    2. పదమూడో శిలా శాసనం
    3. పధ్నాలుగవ శిలాశాసనం
    4. రెండో శిలాశాసనం
18. మౌర్య సామ్రాజ్యంలో గ్రీకులు పాలించిన ఏకైక ప్రావిన్స్ ఏది?
    1. విదిశ 2. విదర్భ
    3. సువర్ణగిరి 4. సౌరాష్ట్ర
19. మౌర్య సామ్రాజ్యంలో చంద్రగుప్త మౌర్యుని తర్వాత అదే స్థాయిలో జైన మతాన్ని వ్యాప్తి చేసినది?
    1. దశరథుడు 2. బింబిసారుడు
    3. జలౌకుడు 4. సంప్రతి
20. ఇంగో గ్రీకురాజు మీనాండర్ ఇండియాలో ఏ రాజుకి సమకాలికుడనని చెప్పుకున్నాడు?
    1. అగ్నిమిత్రుడు 2. అశోకుడు
    3. పుష్యమిత్రశుంగుడు 4. కనిష్కుడు
21. గాంధార కళలో చెక్కబడిన బుద్ధుడి శిలా లక్షణాలలో ఇది ఒకటి లేదు?
    1. బలిష్ఠంగా చెక్కబడటం
    2. బలహీనంగా చెక్కబడటం
    3. పలుచటి వస్త్రాలు 4. సిగముడి
22. అలెగ్జాండర్ బాబిలోనియాలోని 'సుసా'లో చనిపోయెను. ఈ 'సుసా' ప్రస్తుతం ఏ దేశంలో ఉంది?
    1. ఇరాన్ 2. ఇరాక్
    3. ఆఫ్ఘనిస్తాన్ 4. పాలస్థీనా
23. భారతీయ సామాజిక వ్యవస్థలో వర్ణ వ్యవస్థ పూర్తిగా వర్ధిల్లిన కాలం?
    1. తొలి వేదకాలం 2. మలివేదకాలం
    3.ధర్మసూత్రాల కాలం 4.ఉపనిషత్తుల కాలం
24. వేదకాలంలో మనకు కనిపించే గార్గి ఒక...?
    1. ఘోటక బ్రహ్మచారిణి 2. అపర బ్రహ్మవాదిని
    3. రాయబారి 4. ఒకరాజుగారి రాణీ
25. ఈ క్రింద పేర్కొనబడిన వాటిలో ఒకటి నాణెం కాదు?
    1. తార 2. ఏణ్
    3. పొద్దుగ 4. కారుకర
26. బుద్ధుడి బిరుదయిన తథాగతుడికి అర్థం ఏమిటి?
    1. తలరాతలు రాసేవాడు
    2. దిశానిర్దేశం చేసేవాడు
    3. ఎల్లప్పుడు సత్యమే పలికేవాడు
    4. నిరంతర జ్ఞానాన్ని కలిగి ఉండేవాడు
27. ఉపనిషత్తుల సంఖ్య సుమారుగ ఎంత?
    1.208 2.108
    3.116 4.210
28. భారతదేశ చరిత్రలో మొట్ట మొదటి సారిగా పంచ్ మార్క్‌డ్ కాయిన్స్ (చిల్లు పొడిచిన నాణేలు) జారీ చేసిన రాజవంశం ఏది?
    1. శాతవాహనులు 2. మౌర్యులు
    3. గుప్తులు 4. కుషాణులు
29. ద్రవ్యవడ్డీ సిద్ధాంతం లేదా వడ్డీ వ్యాపార సిద్ధాంతం గురించి తెలియపరిచే వేద సాహిత్యం ఏది?
    1. గోపథ బ్రాహ్మణం 2. శతపథ బ్రాహ్మణం
    3. ఐతరేయ బ్రాహ్మణం 4. చాందోగ్య బ్రాహ్మణం
30. వర్ధమానుడి, బుద్ధుడి అంత్యక్రియలు జరిపిన తెగ ఏది?
    1.కుశికులు 2. మల్లులు
    3. అర్జునాయనులు 4. మాళవులు
31. కళింగరాజు ఖారవేలుడు ఉత్తర భారతదేశంపై దండెత్తి జైన విగ్రహాలను విడిపించుకుని వచ్చాడు. కాగా ఇది ఏ ఉత్తర భారత రాజు కాలంలో జరిగింది?
    1. చంద్రగుప్త మౌర్యుడు 2 . పుష్యమిత్ర శుంగుడు
    3. అగ్నిమిత్రుడు
    4. వాసుదేవ కణ్వుడు
32. గుజరాత్‌లోని బెస్‌నగర్‌లో గరుడ ధ్వజస్తంభం నాటించినది?
    1.ఆంటిమాల్సిడిస్ 2. డైమాకస్
    3. హిలిమోడోరస్ 4. మెగస్తనీస్
33. ఈ క్రింది వానిలో మౌర్యుల అధికార భాష ఏది?
    1. సంస్కృతం 2. ప్రాకృతం
    3. పాళీ 4. అర్ధమాగధి
34. మగధను 9 మంది నందులు పాలించారు. కాగా ఆ తొమ్మిది మంది నందులలో వీరి పేరు లేదు?
    1. ధననందుడు 2. మహాపద్మనందుడు
    3. పండుక 4. రాజనందుడు
35. భారతదేశ చరిత్రలో ఏ రాజ వంశ పాలనాకాలం నుండి సంస్కృతం అధికారభాష అయింది?
    1. మౌర్యులు 2. గుప్తులు
    3. శుంగులు 4. కణ్వులు
36. ఆంధ్రుల చరిత్రలో ఏ రాజ వంశ పాలనాకాలం నుండి సంస్కృతం అధికార భాష అయింది?
    1. శాతవాహనులు 2. విష్ణుకుండినులు
    3. ఇక్ష్వాకులు 4. శాలంకాయనులు
37. మగధ రాజధానులను కాలక్రమంలో వరుసగా ఉంచండి?
    1.రాజగృహం-గిరిరాజపురం-వైశాలి-పాటలీపుత్రం
    2.వైశాలి-రాజగృహం-గిరిరాజపురం-పాటలీపుత్రం
    3.గిరిరాజపురం-రాజగృహం-వైశాలి-పాటలీపుత్రం
    4. భోజపురం-రాజగృహం-పాటలీపుత్రం-వైశాలి
38. సంప్రదాయ బద్ధంగా చూస్తే మౌర్యుల పాలనకు మూల పురుషుడెవరు?
    1. అశోకుడు 2.బిందుసారుడు
    3. చంద్రగుప్త మౌర్యుడు 4. కునాలుడు
39. మౌర్యుల పాలనలో ఇది సరికాదు?
    1. ప్రశస్తు-జైళ్ళశాఖ
    2. కర్మాంతిక-పరిశ్రమలు-గనులు
    3. యుక్త-స్థానికంగా పన్ను వసూలు
    4. రజ్జుక- కేంద్రస్థాయిలో పాలకుడు
40. భారతదేశ చరిత్రలో ఏ రాజ వంశ కాలంలో జనన మరణాల రిజిస్ట్రేషన్ శాఖ ఉండేది?
    1. శాతవాహనులు 2. మౌర్యులు
    3. గుప్తులు 4. నందులు
41. అశోకుడి హోదాను తెలిపే శాసనం ఏది?
    1. రజ్జుక 2.మస్కి
    3. రాణీ గుండ్తె 4. గుజ్జర
42. అశోకుడు దేశ విదేశాలకు ప్రచారం చేసినది?
    1. బౌద్ధం 2. బౌద్ధ ధర్మం
    3. ధర్మం 4. ఒక్క ధర్మం మాత్రమే
43. అశోకుడు తన మనవడు దశరథుడితో కలసి బరాబర్‌గుహలను ఏ మతస్థులకు దానం చేశాడు?
    1. చార్వాకులకు 2. అజీవకులకు
    3.జైనులకు 4. బౌద్ధులకు
44. బౌద్ధమతానికి, సంబంధించినంత వరకు అత్యధిక బౌద్ధ విగ్రహాలు ఏ నదీలోయలో చెక్కారు?
    1.సింధులోయ 2. గంగా లోయ
    3. కృష్ణానదీలోయ 4.బ్రహ్మపుత్రతోయ
45. మౌర్యుల కాలంలో బానిసలు లేరు అని చెప్పినది ఎవరు?
    1. కౌటిల్యుడు 2. మెగస్తనిస్
    3. వి.ఎ.స్మిత్ 4. జేమ్స్ ప్రిన్సిప్
46. సంగం సామిత్యంలో వేంగడంగా పిలువబడిన దక్షిణాది పుణ్యక్షేత్రం ఏది?
    1. శ్రీకాళహస్తి 2. శ్రీశైలం
    3. ద్రాక్షారామం 4. తిరుపతి
47. ఈ క్రిందివానిలో విష్ఠి అనే పదానికి అర్థం వెట్టి చాకిరి కాగా ఈ విష్ఠి అనే ఆచారం ఏ కాలంలో బాగా ప్రాచుర్యం పొందింది?
    1. గుప్తులు 2.మౌర్యులు
    3.కుషాణులు 4.కర్కోటకులు
48. రుగ్వేదంలో అత్యధికసార్లు పలకబడిన పదం ఓం కాగా ఎక్కువ శ్లోకాలు ఏ దేవుడికి అంకితం ఇవ్వబడ్డాయి.
    1. ఇంద్ర 2. వరుణ
    3. అగ్ని 4. మిత్ర
49. తమిళ భాషలలో తొలి రామాయణం కంబన్ రాసిన కంబ రామాయణం. కాగా తమిళ భాషలో తొలి మహా భారతాన్ని రాసినది ఎవరు?
    1. నయనార్ 2. తిరుమసిగళ్
    3. తిరుతక్క దేవర 4. పెరుందేవర్
50. అలార కాముడు, ఉద్ధక రామ పుత్రుడులు ఎవరు?
    1. వేదాంగాలు రచించిన వారు
    2. లౌకిక సాహిత్యంలో పేరొందిన గురువులు
    3. బుద్ధుడి తొలి శిష్యులు
    4. బుద్ధుడి తొలి గురువులు

## జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1.2 | 2.2 | 3.2 | 4.1 | 5.3 |
| 6.2 | 7.4 | 8.4 | 9.2 | 10.4 |
| 11.3 | 12.3 | 13.3 | 14.4 | 15.4 |
| 16.2 | 17.1 | 18.4 | 19.4 | 20.3 |
| 21.2 | 22.2 | 23.2 | 24.2 | 25.4 |
| 26.3 | 27.2 | 28.2 | 29.2 | 30.2 |
| 31.2 | 32.3 | 33.2 | 34.4 | 35.3 |
| 36.2 | 37.3 | 38.3 | 39.4 | 40.2 |
| 41.4 | 42.4 | 43.2 | 44.3 | 45.2 |
| 46.4 | 47.1 | 48.3 | 49.4 | 50.4 |

KGH ACADEMY HYDERABAD




# SENTENCE IMPROVEMENT

# GENERAL ENGLISH for All Competitive Exams

**EXERCISE-1**

01.Our guests **arrived**; they are sitting in the garden.
(a) shall arrive (b) have arrived
(c) are arriving (d) might arrive

02.He **was looking into his book** for the last two hours but couldn't find it.
(a) looking down on his book
(b) looking above his book
(c) looking for his book
(d) looking after his book

03.Pintu has been advised to **reduce** smoking by his family doctor.
(a) cut down (b) less down
(c) lower down (d) up down

04. Select the sentence with the appropriate use of the adverb of manner.
(a) He done his work regularly.
(b) He has just done his work.
(c) He does his work carefully.
(d) He has done his work on my table.

05. Navika is **a superb and impressive** child in her class.
(a) Splendid (b) Brilliant
(c) Dazzling (d) Vivid

06. I went to Paris **regularly.**
(a) twice (b) often
(c) yesterday (d) happily

07. The new shop that opened last week **are hardly** sufficient stock of the products that it advertised about.
(a) hardly hadn't
(b) hardly had
(c) hardly is having
(d) is had

08. Abu said that **he saw the picture.**
(a) he has seen the picture
(b) he will have seen the picture
(c) he would have seen the picture
(d) he had seen the picture

09. Select the appropriate adverb for the underlined word in the sentence. He led me to the room that had **obvious** been built later than the rest of the house.
(a) oblivously (b) obliviousness
(c) obviousness (d) obviously

10. Solomon always refers **in the dictionary** for clearing doubts about words.
(a) on the dictionary
(b) No substitution
(c) to the dictionary
(d) with the dictionary

11. Finally, here are a few examples of **Passages and their precis.**
(a) by passages and their précis
(b) of passages and there precis
(c) of passages and there precises
(d) No substitution

12. Our office **is In the 2nd floor** of the skyscraper.
(a) is for the 2nd floor
(b) is on the 2nd floor
(c) is with the 2nd floor
(d) is at the 2nd floor

13. We live in a **populated** country of 120 million people.
(a) congested (b) dense
(c) populous (d) No substitute

14. I used **to swim across** the river when I was young.
(a) will swim across
(b) was swimming across
(c) could swim across
(d) can swim across

15. **Last before year**, Shirley got very good grades.
(a) The last year before
(b) Before last year
(c) The year before last
(d) Before year last

16.Oscar is the most prestigious award which is **introduced to good** actors in that year.
(a) rewarded to good
(b) nominated to fine
(c) awarded to best
(d) attached to fine

17. When I reached home late, I found my children **waiting on** me.
(a) waiting with me
(b) waiting by me
(c) waiting about me
(d) waiting for me

18. Select the sentence with the appropriate use of the adverb of frequency.
(a) Radha goes to Nagpur with great affection.
(b) Radha goes to Nagpur for her office work.
(c) Radha often goes to Nagpur.
(d) Radha goes to Nagpur to meet her uncle.

19. During my Goa tour **I had visited** beaches in Vasco, Baga and Vagator.
(a) visited (b) have visited
(c) was visited (d) had visited

20. **Have you want me** to come with you to the dentist?
(a) Has you wanted me
(b) No substitution required
(c) Had you want me
(d) Do you want me

21. Rita **will never have** changed her job if she would have been promoted.
(a) No substitution
(b) should never have
(c) would never have
(d) shall never have

22. The art history teacher was sacked after **she were thought** taking school supplies.
(a) she was wondered
(b) she was dumped
(c) she was caught
(d) she was enlightened

23. Select the sentence with the appropriate use of preposition.
(a) They rise with the morning lark and labour till almost dark.
(b) They rise with the morning lark and labour utmost almost dark.
(c) They rise with the morning lark and labour by almost dark.
(d) They rise with the morning lark and labour still almost dark.

24. The banker warned me not to be **careless front** my ATM card.
(a) careless beside (b) careless with
(c) careless across (d) careless on

25. Santa Claus stays at the North Pole when he isn't out **deliver** gifts for Christmas.
(a) Out to delivering
(b) Out delivering
(c) No substitution
(d) Out of deliver

**KEY**

| | | | |
|---|---|---|---|
| 01. b | 02. c | 03. a | 04. c |
| 05. b | 06. c | 07. b | 08. d |
| 09. d | 10. c | 11. d | 12. b |
| 13. c | 14. c | 15. c | 16. c |
| 17. d | 18. c | 19. a | 20. d |
| 21. c | 22. c | 23. a | 24. b |
| 25. b | | | |

**EXERCISE-2**

01. Mother ordered John **to switch on the light** as it was time to sleep.
(a) to switch of the light
(b) to switch in the light
(c) to switch off the light
(d) to switch out the light

02.The intern should **take a right choice** in choosing the right job for her.
(a) rake a right choice
(b) make a right choice
(c) fix a right choice
(d) take the right choice

03.I **have reached the hotel**, by the time you call me.
(a) will be reaching the hotel
(b) No substitution
(c) will have reached the hotel
(d) had reached the hotel

04.Old people **acquire experience** through age.
(a) got experience
(b) developed experience
(c) experienced
(d) gain experience

05. Select the appropriate option to replace the underlined word with the adverb of frequency. He **did not admit** that his team played badly.
(a) never admitted
(b) yesterday admitted
(c) happily admitted
(d) willingly admitted

06.The soldiers had **no choice to** report the loss to their commander.
(a) no choice as to
(b) no choice how to
(c) No substitution required
(d) no choice but to

07. Select the sentence with the appropriate use of preposition.
(a) By means of rope ladders they scaled the wall.
(b) Along with means of rope ladders they scaled the wall.
(c) In means of rope ladders they scaled the wall.
(d) Of means of rope ladders they scaled the wall.

08. She acted es **If she is** the one who was hurt.
(a) as if she has been
(b) as if she will be
(c) as If she would
(d) as if she was

09. Select the sentence with the appropriate use of preposition.
(a) Children are fond to sweets.
(b) Children are fond off sweets.
(c) Children are fond with sweets.
(d) Children are fond of sweets.

10. I am working hard in order to **earn a decent living.**
(a) buying a decent living
(b) earning a better living
(c) purchase a reputed life
(d) No substitution

11.We **congratulated him at** his new job. He was delighted.
(a) congratulate him up
(b) congratulated him on
(c) congratulate him with
(d) congratulate him along

12.Select the sentence with the appropriate use of preposition.
(a) Ashok was in the bus stop.
(b) Ashok was to the bus stop.
(c) Ashok was on the bus stop.
(d) Ashok was at the bus stop.

**KEY**

| | | | |
|---|---|---|---|
| 01. c | 02. b | 03. c | 04. d |
| 05. a | 06. d | 07. a | 08. d |
| 09. d | 10. d | 11. b | 12. d |

**KVR Sir**, Director,
**KVR English Academy**
Dilsukh Nagar, **Hyderabad**
**Cell 9391057113**



# భారత 'రత్నాలు'

**ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అపర చాణక్యుడు, పాములపర్తి వెంకట నరసింహారావు, మాజీ ప్రధాని, రైతు నేత చరణ్‌సింగ్, విఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌లకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఇప్పటికే బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బీజేపీ కురువృద్ధ నేత ఎల్‌కే ఆద్వానీలకు భారతరత్న ప్రకటించారు. ఒకే ఏడాది ఐదుగురికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించటం ఇదే ప్రథమం.**

## అపర చాణక్యుడు పీవీ నరసింహారావు

భారత రాజకీయాల్లో అరుదైన మేధావి, ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక, సామాజిక రూపురేఖల్ని మార్చి, అభివృద్ధిని ఎజెండాగా మార్చిన రాజ నీతిజ్ఞుడు, మైనారిటీ ప్రభుత్వమైనప్పటికీ అయిదు సంవత్సరాలు స్థిరంగా దేశానికి నాయకత్వం అందించిన చాణక్యుడు, లుక్ ఈస్ట్ విధానం ద్వారా దేశ విదేశాంగ విధానాన్ని కొత్త పుంతలు తొక్కించిన దౌత్యనీతిజ్ఞుడు అయిన పీవీ నరసింహారావుకు భారత రత్న లభించింది.


పీవీ నరసింహారావు 1921లో జన్మించారు. ఆయన స్వస్థలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర. వరంగల్‌లో ప్రాథమిక, హైస్కూలు ఉన్నత విద్యాభ్యాసం తర్వాత హైదరాబాద్, నాగపూర్, పూణేలలో చదివారు. నిజాం వ్యతిరేక పోరాటంతోపాటు స్వాతంత్రోద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. శాసన సభ్యుడుగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా, కేంద్రంలో విదేశాంగ, మానవ వనరుల మంత్రిగా, హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత.. రాజీవ్‌గాంధీ మరణానంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఐదేళ్లపాటు స్థిరంగా దేశాన్ని పాలించిన పీవీ బహుభాషా కోవిదుడు, కవి, రచయిత, పండితుడుగా గుర్తింపు పొందారు.

### సంస్కరణల సారథి

పీవీ పగ్గాలు చేపట్టేనాటికి మన ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. విదేశీ రుణాలు పుట్టడం కష్టతరమైంది. ద్రవ్యలోటు జీడీపీలో 8శాతానికి, విదేశీ అప్పులు జీడీపీలో 41 శాతానికి చేరుకోవడంతో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగి ఉన్నది, దిగుమతులకు చెల్లించడానికి విదేశీ మారక ద్రవ్య నిల్వలు కేవలం రెండువారాలకు మాత్రమే సరిపోతాయి ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి, సాహసో పేతంగా వాటిని అమలు చేసి దేశంలో నూతన ఆర్థిక సంస్కృతికి ఒరవడి దిద్దిన నేత నరసింహారావు. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, ఎంపీ లాడ్స్ పథకం, పార్లమెంటు స్థాయీ సంఘాల వ్యవస్థను ప్రవేశపెట్టడం వంటివి ఇందుకు ఉదాహరణలు. ఆర్థిక సంస్కరణలను అమలు చేసే విషయంలో ఆర్థిక మంత్రిగా రాజకీయ నాయకుడిని కాక ఒక ఆర్థిక వేత్తను నియమించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆయన మన్మోహన్‌సింగ్‌ను ఎంపిక చేశారు.

కొన్ని సందర్భాల్లో నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా ఒక నిర్ణయమే అన్నది పీవీ నమ్మి ఆచరించిన సిద్ధాంతం.

### విదేశాలతో సంబంధాలు



విదేశాంగ వ్యవహారాల విషయంలో పీవీ కొత్త ఒరవడిని సృష్టించారు. ఇజ్రాయిల్‌ను గుర్తించడం, చైనాతో సరిహద్దు సంఘర్షణలను నివారించడం వంటి అనేక అంశాలపై ఆయన ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించారు. అమెరికాలో ఆరు రోజులు పర్యటించి ఆ దేశంతో సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. అణుపరీక్షలపై నిషేధాన్ని అమలు చేసే ఒప్పందం (సీటీబీటీ) పై అమెరికాను చర్చల్లోకి దించి, చివరి వరకు ఆ ఒప్పందంపై సంతకం చేయకుండా కాలక్షేపం చేసిన పీవీ దౌత్యనీతి అమోఘం.

ఇజ్రాయిల్‌తో సంబంధాలు ఏర్పరచుకునే ముందు ఆయన పాలస్తీనా నేత యాసర్ అరాఫత్‌ను 1992 జనవరిలో భారత దేశానికి ఆహ్వానించారు. ఇక్కడ తనకు లభించిన ఘన స్వాగతానికి అరా ఫత్ ఉబ్బి తబ్బిబ్బయ్యారు. వెళుతూ వెళుతూ 'భారత దేశం ఇజ్రాయిల్‌తో సంబంధాలు పెట్టుకుంటే తప్పేమిటి..' అని అరాఫత్‌ప్రశ్నించడంతో.. అందరూ నివ్వెరపోయారు. ఫలితంగా.. 43 ఏళ్లుగా ఇజ్రాయిల్‌తో కొనసాగుతున్న ప్రతిష్టంభన కొద్ది రోజుల్లోనే తొలగి పోయింది. సింగపూర్, జపాన్ వంటి తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను కూడా పీవీయే పునరుద్ధ రించారు. పీవీ అవలంబించిన 'లుక్ ఈస్ట్' విధానం మంచి ఫలితాలను ఇచ్చింది. చైనాతో కూడా నరసింహా రావు సంబంధాలు పెంచుకోవాలను కున్నారు. చైనా ప్రధాని లీ పెంగ్ 1991లో భారత్ రాగా, నరసింహారావు 1993లో చైనాకు వెళ్లారు. ఆయన హయాంలోనే భారత్, చైనా సరిహద్దుల్లో ప్రశాంతతకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నాయి.

### వాజపేయికి అణు రహస్యం

పీవీ హయాంలో పృథ్వి, అగ్ని క్షిపణి పరీక్షలు జరిగాయి. 1995 డిసెంబర్‌లో అణు పరీక్షలకు కూడా పీవీ రంగం సిద్ధం చేశారు. ఆ విషయాన్ని అమెరికా పసిగట్టడంతో వాటిని తాత్కాలికంగా వాయిదా వేసి ఆ బాధ్యతను వాజపేయికి అప్పజెప్పారు. పీవీ మరణించిన తర్వాత వాజపేయి ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ విషయాన్ని చెప్పారు "అణు పరీక్షల నిజమైన ఘనత పీవీదే. ఆయనే అణు పరీక్షలకు సిద్ధం చేసి.. 'సామాగ్రి తయార్ హై' అని నాకు చెప్పారు.." అని గుర్తుచేసుకున్నారు.

అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ ప్రతినిధులు కశ్మీర్ సమస్యను లేవనెత్తకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీని ఉపయోగించుకోవడం పీవీ బుద్ధికుశలతకు నిదర్శనం. 1991లో ఆస్ట్రియాలో యూరోపియన్ పార్లమెంట్ నిర్వహించిన సదస్సుకు బీజేపీ లోక్‌సభా పక్ష నేత ఆద్వానీ, కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్‌ను పంపించారు పీవీ. 1994లో జెనీవాలో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్ సదస్సుకు అటల్ బిహారీ వాజపేయిని ప్రతినిధిగా పంపారు.

### సాహితీ మూర్తి..

పీవీ రాజకీయనాయకుడైనప్పటికీ ఆయన జీవితంలో సాహిత్యం అంతర్లీనంగా ప్రవహిస్తూ వచ్చింది. పీవీ, ఆయన మిత్రుడు సదాశివరావు కలిసి కాకతీయ అనే పత్రిక నడిపేవారు. విశ్వనాథ సాహిత్యాన్ని చదివి ఆయనపై అభిమానాన్ని పెంచుకున్న పీవీ.. 'వేయిపడగలు' నవలను హిందీలో అనువదించారు. లోపలి మనిషి (ఇన్ సైడర్), గొల్ల రామవ్వ, మంగయ్య అదృష్టం వంటివి పీవీ రచనలు. మరాఠీ నుంచి 'పన్ లక్షత్ కోన్ ఘేటో' నవలను పీవీ 'అబల జీవితం' పేరుతో అనువదించారు.


అనూహ్యంగా రాజీవ్‌గాంధీ హత్యకు గురి కావడం.. సోనియా గాంధీపార్టీ పగ్గాలు చేపట్టడానికి నిరాకరించడంతో జనంలో కరిష్మా ఉన్న అతిరథ, మహారథుల్లాంటి నేతలను కాదని సొంత బలం లేని పీవీకి పార్టీ పగ్గాలు అందించాలని సోనియా తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రనే మార్చేసింది.

పీవీ నరసింహారావు బహు భాషా కోవిదుడు. ఆయనకు 17 భాషలు వచ్చు. తెలుగు, ఉర్దూ, తమిళం, కన్నడం, సంస్కృతం, ఒరియా, మరాఠీ, బెంగాలీ, గుజరాతీ, ఫ్రెంచ్, స్పానిష్, పర్షియన్, జర్మన్, అరబిక్, ఇంగ్లిష్ తదితర భాషలు చక్కగా మాట్లాడేవారు. పీవీ విద్యా శాఖ పేరును హెచ్‌ఆర్డీ మంత్రిత్వ శాఖగా మార్పించారు. ఆతర్వాత హెచ్‌ఆర్డీ మంత్రిగా దేశ వ్యాప్తంగా నవోదయ పాఠశాలలకు శ్రీకారం చుట్టారు. పీవీకి జైళ్ల శాఖ అప్పగించగా అక్కడ కూడా సంస్కరణలు చేపట్టి ఓపెన్ జైల్ అనే కాన్సెప్ట్ తీసుకొచ్చారు.

ఏపీ ముఖ్యమంత్రిగా సంస్కరణలు చేశారు. ఈ సంస్కరణలు ఆయనతోనే, ఆయన కుటుంబంతోనే ప్రారంభించారు. అప్పటికే ఆయన 1200 ఎకరాల పెద్ద భూస్వామి. భూసంస్కరణల్లో భాగంగా ఆయనకు, ఆయన కుటుంబానికి అర్హత ఉన్నంతవరకు భూమి ఉంచుకొని, మిగిలిన భూమిని ప్రభుత్వానికి అప్పగించినటువంటి మహోన్నత వ్యక్తి.

మనం ఇప్పుడు అందరం అనుభవిస్తున్నటువంటి ఆర్థిక స్వేచ్ఛ, పొందినటువంటి ఆర్థిక పరిణతికి ప్రధాన కారణభూతుడు పీవీ నరసింహారావు. భారతదేశం ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కి ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదిగిందంటే అది ఆయన చలవే.

## రైతునేత చరణ్‌సింగ్



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ జిల్లాలోని ఒక సాధారణ రైతు కుటుంబంలో 1902 డిసెంబర్ 23న జన్మించిన చరణ్‌సింగ్ దేశ ప్రధాని స్థాయికి ఎదిగారు. యూపీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లోని రైతు సంఘాలు ఇప్పటికీ చరణ్‌సింగ్ చూపిన బాటలోనే నడుస్తున్నాయంటేనే ఆయన ఎంతటి మహనీయుడో అర్థం చేసుకోవచ్చు.

మహాత్మాగాంధీ భావాలకు ప్రభావితమై, ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితుడైన చరణ్‌సింగ్ స్వాతంత్ర్య సంగ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు. రాజకీయాల్లో ఉంటేనే పేదలు, రైతులకు సేవ చేయగలనని భావించిన ఆయన చిన్న వయసులోనే రాజకీయ రంగప్రవేశం చేశారు. 1937లో స్వాతంత్ర్యానికి పూర్వమే శాసన సభ్యుడిగా ఎన్నికై రైతులకు అండగా నిలిచారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. రైతు కుటుంబంలో పుట్టి, మట్టి మనిషిగా పెరిగిన చరణ్‌సింగ్ అన్నదాతల కోసమే అహర్నిశలు శ్రమించారు. యూపీ మొదటి ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ క్యాబినెట్‌లో రెవెన్యూ మంత్రిగా సేవలందించి జమిందారీ వ్యవస్థ నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారు. దున్నేవాడికే భూమి దక్కాలని చెప్పే చరణ్‌సింగ్.. రైతులకే భూయాజమాన్య హక్కులు సిద్ధించేలా చేయడంలో కీలకపాత్ర పోషించారు.

కాంగ్రెస్‌లోనే ఉంటూ దేశ తొలి ప్రధాని నెహ్రూ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, గ్రామీణ వ్యవస్థకు హాని కలిగించే ప్రభుత్వ వైఖరిపై గళమెత్తిన ధీశాలి చరణ్‌సింగ్. రామ్‌మనోహర్ లోహియా, రాజ్ నారాయణ్, నానాజీ దేశ్‌ముఖ్ తదితరుల మద్దతుతో 1967లో కాంగ్రెసేతర తొలి యూపీ సీఎంగా ఎన్నికయ్యారు. అతితక్కువ కాలమే సీఎంగా పనిచేసిన చరణ్‌సింగ్ భూసంస్కరణలను తీసుకొచ్చారు. 1977లో జనతా పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికై పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. జనతా పార్టీ (సెక్యులర్) ఛైర్మన్ రాజ్ నారాయణ్ మద్దతుతో 1979లో ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. రైతును రాజును చేయాలనే చరణ్‌సింగ్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వాలు అడుగులు వేసినప్పుడే ఆయనకు అసలైన నివాళి అవుతుంది.

## హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్

1947లో భారతదేశం రాజకీయ స్వాతంత్ర్యం అయితే సాధించింది కానీ, ఆకలి నుంచి విముక్తం కాలేదు. వలస పాలనలో వ్యవసాయం అడుగంటింది. ప్రజలకు సరిపడా ఆహారాన్ని దేశం అందించలేక పోతున్నది. ఈ సుడిగుండం నుంచి బయటపడాలని భారత్ చూస్తున్నది. అమెరికా వంటి దేశాల నుంచి ధాన్యం ఓడల కోసం ఎదురుచూసే దీన, పరాధీన పరిస్థితి నేపథ్యంలో దేశంలో హరిత విప్లవానికి నారు పోశారు స్వామినాథన్. నోబెల్ బహుమతి గ్రహీత, అమెరికా వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాగ్‌తో కలిసి స్వామినాథన్ చేసిన పరిశోధనలు భారతదేశ వ్యవసాయరంగ అభివృద్ధికి అండగా నిలిచాయి. ఇక్కడి నేల పరిస్థితులకు అనుగుణమైన 'గెయిన్స్' వంటి మేలురకం గోధుమ పొట్టి వంగడం తయారు చేయగలిగారు. ఇలాంటి సృజనాత్మకమైన పరిశోధనలే స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహునిగా నిలబెట్టాయి.
హరిత విప్లవానికి సారథ్యం వహించిన స్వామినాథన్ ఆ విప్లవ దుష్ఫలితాల గురించి కూడా ఆనాడే హెచ్చరించారు. పంటలే కాదు, ఆ పంటలను పండించే రైతుల బాగోగుల గురించి కూడా ఆయన లోతుగా ఆలోచించేవారు. కనీస మద్దతు ధరకు సర్కారు అండగా నిలవాలని గట్టిగా వాదించినవారిలో ఆయన కూడా ఉండడం విశేషం. సగటు ఉత్పాదక వ్యయానికి 50 శాతం అధికంగా చేర్చి మద్దతు ధర నిర్ణయించాలన్న ఆయన సూచన సర్వజనామోదం పొందింది.



వ్యవసాయ శాస్త్రవేత్తగా అద్వితీయమైన సేవలందించిన స్వామినాథన్‌ను జాతీయ, అంతర్జాతీయ పదవులు, అవార్డులు లెక్కకు మించి వరించాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలికి, తర్వాత అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. 1987లో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆహార బహుమతి మొట్టమొదటి గ్రహీత ఆయనే. అంతర్జాతీయంగా రామన్ మెగసెసె అవార్డు, ఐన్‌స్టీన్ సైన్స్ అవార్డు లభించాయి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు అందుకున్నారు. ఇప్పుడు భారతరత్న ఆయనను వరించి తనను తాను గౌరవించుకుంది.




# AP TEACHER ELIGIBILITY TEST

**టెట్ పరీక్షలో అర్హత సాధిస్తేనే డీఎస్సీ రాసేందుకు వీలు ఉంటుంది. అంతేకాదు ప్రైవేటు పాఠశాలల్లోనూ బోధించాలంటే టెట్ అర్హత తప్పనిసరి చేశారు. ఈ నేపథ్యంలో టెట్ 2024 పరీక్ష విధానం.. సిలబస్ లో ఎలాంటి అంశాలు ఉంటాయి...? అర్హత మార్కుల కటాఫ్ వివరాలు చూద్దాం....**

ఏపీ టెట్ నోటిఫికేషన్ వచ్చేసింది. ఫిబ్రవరి 8వ తేదీ నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరి 18వ తేదీ వరకు ఆన్ లైన్ లో అప్లయ్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి 19వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు కూడా అవకాశం కల్పించారు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. ఫిబ్రవరి 27వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ మధ్యలో పరీక్షలు జరగనున్నాయి. పూర్తి వివరాలను https://aptet.apcfss.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య వివరాలు**

- టెట్‌ను పేపర్-1ఎ, 1బి, పేపర్-2ఎ, 2బిల పేరుతో మొత్తం నాలుగు పేపర్లుగా నిర్వహించనున్నారు.
- పేపర్-1ఎ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉపాధ్యాయులుగా బోధించాలనుకునే వారు రాయాల్సిన పరీక్ష..
- పేపర్-1బి అనేది ఒకటి నుంచి 5వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేయాలనుకునే వారు రాయాల్సి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో టీచర్లకు ఈ పేపర్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా దీన్ని ప్రవేశ పెట్టారు.
- పేపర్-2ఎ ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్‌గా బోధించాలనుకునే వారు ఉత్తీర్ణత సాధించాల్సిన పేపర్.
- పేపర్-2బి ఆరు నుంచి 8వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా బోధించాలనుకునే వారు అర్హత సాధించాల్సి ఉంటుంది.
- లాంగ్వేజ్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు సదరు లాంగ్వేజ్ ఆప్షనల్ సబ్జెక్టుగా బ్యాచిలర్ డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియెంటల్ లాంగ్వేజ్ ఉత్తీర్ణులవ్వాలి. లేదా.... సంబంధిత లాంగ్వేజ్‌లో పీజీ ఉత్తీర్ణతతో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు లేదా సదరు లాంగ్వేజ్ మెథడాలజీతో బీఈడిలో ఉత్తీర్ణత తప్పనిసరి.

**పరీక్ష విధానం:**

- ఏపీ టెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. రోజుకు రెండు సెషన్లలో ఉంటుంది. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 185 కేంద్రాలను ఎంపిక చేశారు. రాష్ట్రం బయట ఉన్నవారి కోసం మరో 22 సెంటర్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, బరంపురంల్లో ఏర్పాటు చేయనున్నారు.

పరీక్ష ఫీజు: రూ.750గా నిర్ణయించారు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**సిలబస్, పరీక్షా విధానం**

- టెట్ పేపర్1ఎ, 1బి, పేపర్2ఎ, 2బిలను 150 మార్కులకు నిర్వహిస్తారు.
- అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది.
- ఏపీ టెట్‌లోని అన్ని పేపర్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా కనీస ఉత్తీర్ణత మార్కులు పొందాలి. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు.
- టెట్ లో మంచి స్కోర్ సాధిస్తే.. డీఎస్సీలో మార్కులు యాడ్ అవుతాయి. రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.

**పేపర్-1ఎ, -1బి :**



- పేపర్-1ఎ, పేపర్-1బిలను అయిదు విభాగాల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు.

**చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ:** లాంగ్వేజ్-1, లాంగ్వేజ్-2, మ్యాథమేటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో విభాగం నుండి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. లాంగ్వేజ్-1 సబ్జెక్ట్ కింద తెలుగు, ఉర్దూ, హిందీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ లాంగ్వేజ్‌లను ఎంచుకోవచ్చు.

**పేపర్-2ఎ :**

ఈ పేపర్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-1 : 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-2, ఇంగ్లీష్ : 30 ప్రశ్నలు - 30 మార్కులు, సంబంధిత సబ్జెక్ట్ : 60 ప్రశ్నలు-60 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు - 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో విభాగంగా నిర్వహించే సంబంధిత సబ్జెక్ట్ విషయంలో... మ్యాథమాటిక్స్ & సైన్స్ టీచర్స్ అభ్యర్థులు మ్యాథ్స్ & సైన్స్ విభాగాన్ని, సోషల్ టీచర్లు సోషల్ స్టడీస్ విభాగాన్ని, లాంగ్వేజ్ టీచర్లు సంబంధిత లాంగ్వేజ్‌ను ఎంచుకొని పరీక్ష రాయాలి.

**పేపర్-2బి :**

పేపర్-2బిని కూడా పేపర్-2ఎ మాదిరిగా నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. మొదటి మూడు విభాగాలు పేపర్-2ఎ లోనివే ఉంటాయి. నాలుగో విభాగంగా డిజేబిలిటీ స్పెషలైజేషన్ సబ్జెక్ట్ & పెడగాజీ ఉంటుంది. ఈ విభాగంలో 60 మార్కులకు - 60 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం నాలుగు విభాగాలు కలిపి 150 ప్రశ్నలతో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగో విభాగంలో అభ్యర్థులు తాము స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు లో చదివిన సబ్జెక్ట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. అన్నిపేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2.30 గం.ల సమయం ఉంటుంది.

**అర్హతలలో మార్పులు**

టెట్ రాసే అభ్యర్థుల అర్హతల గతంలో ఉన్న పలు నిబంధనలను మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 1వ తరగతి నుంచి 5 వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లకు నిర్వహించే టెట్-1 పేపర్‌కు రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్‌ఈడీ), నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (బీఈఎల్‌ఈడీ) చేసిన వారే అర్హులని తెలిపింది. అంతేకాకుండా పేపర్ 1 రాసే అభ్యర్థులు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు టెట్ పేపర్-2ఏ రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరి అనే నిబంధన ఉంది. దీన్ని సవరించి ఆ మార్కులను 40 శాతానికి తగ్గించింది. గతంలో ఎస్జీటీ పోస్టులకు బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించి, డీఎస్సీ, టెట్ కలిపి 100 మార్కులకు పరీక్ష నిర్వహించారు. టీజీటీ వారికి ఇంగ్లిష్ లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు.

- డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.
- టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.
- అభ్యర్థులు 750 రూపాయలను అప్లికేషన్ ఫీజు కింద చెల్లించాలి.
- ఈ ఏపీ టెట్ నోటిఫికేషన్ 2024 అప్లికేషన్ ఫీజును 8-2-2024 వ తేదీ నుండి 17-2-2024 వ తేదీలోపుhttp://cse.ap.gov.in వెబ్సైట్లో చెల్లించాలి.
- హాల్ టికెట్లను ఫిబ్రవరి 23, 2024వ తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

**మంచి మార్కులకు సూచనలు:**

- చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజిలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం, నాయకత్వం, గైడెన్స్, కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి.
- లాంగ్వేజ్-1లో స్కూలు స్థాయిలో తెలుగుసబ్జెక్ట పుస్తకాలతో పాటు తెలుగు బోధన పద్ధతులను చదవాలి.
- ఇంగ్లీష్‌లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్స్, డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ స్పీచ్, డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్, వొకాబులరీ.. మొదలైన అంశాలపై అవగాహన తో చదవాలి.
- మ్యాథమేటిక్స్& ఎన్‌విరాన్‌మెంటల్ స్టడీస్ కు పేపర్-1 లో ప్రాథమిక అంశాలపై ఒకటి నుండి అయిదో తరగతి స్థాయి వరకు, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నల క్లిష్టత ఇంటర్ స్థాయిలో ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ పేపర్‌లో సైన్స్‌తోపాటు సమకాలీన అంశాలపైనా ప్రశ్నలు ఉంటాయి.
- సైన్స్‌కు పేపర్-2 కోసం ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలుచదవాలి.
- సోషల్ స్టడీస్ ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను చదవాలి. సివిక్స్‌కు సంబంధించి తాజా అంశాలు చదవాలి.
- మెథడాలజీ విభాగంలో ప్రధానంగా బోధనా పద్ధతులు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎమ్), బోధన ఉద్దేశాలు, విలువలు, లక్ష్యాలను చదవాలి. పేపర్-1,పేపర్-2లో సిలబస్ అంశాలు ఒక్కటే అయినా, వాటి క్లిష్టత స్థాయిలో తేడా ఉంటుంది. దీన్ని గుర్తించి ప్రిపరేషన్ చేయాలి.

**ఏపీ టెట్ 2024 ముఖ్య తేదీలు:**

- ఏపీ టెట్ నోటిఫికేషన్ - ఫిబ్రవరి 7, 2024.
- దరఖాస్తులు ప్రారంభం - ఫిబ్రవరి 8,2024.
- దరఖాస్తులకు తుది గడువు - ఫిబ్రవరి 18, 2024
- ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ- ఫిబ్రవరి 17,2024
- టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ - ఫిబ్రవరి 19, 2024
- హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ - ఫిబ్రవరి 23, 2024
- టెట్ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ - ఫిబ్రవరి 27 నుంచి మార్చి 9 వరకు రెండు సెషన్స్‌లో
- టెట్ ప్రాథమిక కీ మార్చి 10న విడుదల చేస్తారు.
- ఈ కీపై అభ్యంతరాలను మార్చి 11 వరకు స్వీకరిస్తారు.
- టెట్ తుది కీని మార్చి 13న రిలీజ్ చేస్తారు.
- మార్చి 14న టెట్ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

**ఇలా అప్లై చేసుకోండి....**

- అర్హత గల అభ్యర్థులు మొదటగా అధికారిక వెబ్ సైట్ https://aptet.apcfss.in లోకి వెళ్లాలి.
- Payment అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మొదటగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి.
- పేమెంట్ ప్రక్రియ పూర్తి అయితే లాగిన్ ఐడీ క్రియేట్ అవుతుంది.
- ఈ లాగిన్ వివరాలతో మీ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.
- ఫొటో, సంతకంతో పాటు కావాల్సిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- సబ్మిట్ బటన్ పై నొక్కి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి అప్లికేషన్ ఫారమ్‌ను పొందవచ్చు. హాల్ టికెట్ల సమయంలో అప్లికేషన్ నెంబర్ అవసరపడుతుంది.

| ఉమ్మడి జిల్లా | ఎస్జీటీ | స్కూల్ అసిస్టెంట్ | టీజీటీ |
|---|---|---|---|
| శ్రీకాకుళం | 104 | 130 | 49 |
| విజయనగరం | 103 | 97 | 84 |
| విశాఖపట్నం | 101 | 133 | 95 |
| తూర్పుగోదావరి | 108 | 182 | 102 |
| పశ్చిమగోదావరి | 102 | 145 | 59 |
| కృష్ణా | 103 | 111 | 65 |
| గుంటూరు | 109 | 170 | 137 |
| ప్రకాశం | 111 | 299 | 93 |
| నెల్లూరు | 104 | 140 | 102 |
| చిత్తూరు | 101 | 97 | 139 |
| కడప | 105 | 81 | 103 |
| అనంతపురం | 107 | 164 | 115 |
| కర్నూలు | 1,022 | 550 | 121 |
| మొత్తం | 2,280 | 2,299 | 1,264 |

పీజీటీలు: 215 | ప్రిన్సిపాళ్లు: 42

**ఏపీ డీఎస్సీ 2024 ముఖ్య తేదీలు:**

- నోటిఫికేషన్ - ఫిబ్రవరి 12, 2024.
- దరఖాస్తులు ప్రారంభం - ఫిబ్రవరి 12,2024.
- దరఖాస్తులకు తుది గడువు - ఫిబ్రవరి 22, 2024
- ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ- ఫిబ్రవరి 21,2024
- టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ - ఫిబ్రవరి 24, 2024
- హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ - మార్చి 5, 2024
- డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ - మార్చి 15, నుంచి మార్చి 30 వరకు రెండు సెషన్స్‌లో
- డీఎస్సీ ప్రాథమిక కీ మార్చి 31న విడుదల చేస్తారు.
- ఈకీపై అభ్యంతరాలను ఏప్రిల్1వరకు స్వీకరిస్తారు.
- డీఎస్సీ తుది కీని ఏప్రిల్ 2 న రిలీజ్ చేస్తారు.
- ఏప్రిల్ 7న డీఎస్సీ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

**1. సంప్రదాయ హిందూ సమాజంలో వివాహానికి సంబంధించిన ప్రధాన లక్ష్యాల విషయంలో సరయిన వరుస క్రమాన్ని గుర్తించండి?** (సివిల్ సర్వీసెస్-1993)

ఎ. ప్రజ, రతి, ధర్మ
బి. రతి, ధర్మ, ప్రజ  సి. ధర్మ,రతి,ప్రజ
డి. ధర్మ,ప్రతి

**2. కింది జాబితాలను సరిగా జతచేయండి. జాబితాల కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి సరయిన సమాధానం ఎంపిక చేయండి.** (సివిల్ సర్వీసెస్-1993)

| జాబితా-1 (పదం) | జాబితా-2 (భావన) |
|---|---|
| ఎ. నిషిద్ధం | 1. వివాహం |
| బి. ఉమ్మడి కుటుంబం | 2. బంధుత్వ సమూహం |
| సి. గోత్రం | 3. బహిర్వివాహం |
| డి. భార్యా, భగినీ న్యాయం | 4. బంధుత్వ ఆచరణ |
| | 5. తెగ (శాఖ) |

సంకేతాలు :
1. ఎ-3,బి-5,సి-1,డి-4
2. ఎ-4,బి-2,సి-3,డి-1
3. ఎ-3,బి-2,సి-1,డి-4
4. ఎ-4,బి-5,సి-3,డి-1

**3. ఎప్పుడూ కొన్ని సంబంధాల సమూహం వెలుపల జరిగే వివాహాన్ని ఏమని పిలుస్తారు?** (సివిల్ సర్వీసెస్-1993)

ఎ. అనులోమ వివాహం
బి. అంతర్వివాహం  సి. బర్వివాహం
డి. ప్రతిలోమ వివాహం

**4. హిందూ సంప్రదాయ విశ్వాసం ప్రకారం వివాహం అనేది ఒక ..............** (సివిల్ సర్వీసెస్-2002)

ఎ. ఒక ఒప్పందం  బి. పవిత్రబంధం
సి. బంధం  డి. లాంఛనం

**5. కింది గిరిజన సమూహాలలో ప్రోటో ఆస్ట్రలాయిడ్ సమూహం కానిది ఏది?** (సివిల్ సర్వీసెస్-2002)

ఎ. సంతాల్  బి. ముండా
సి. ఒరయాన్  డి. గారో

**6. కింది జంటలలో సరిగా జతకాని జంటని గుర్తించండి?** (సివిల్ సర్వీసెస్-2002)

1. గోరో : మేఘాలయ
2. మరియ : మధ్యప్రదేశ్
3. చెంచు : ఆంధ్రప్రదేశ్
4. భాసి : మణిపూర్

**7. కింది లక్షణాలను పరిశీలించండి.** (సివిల్ సర్వీసెస్-2002)

1. పితృస్వామ్యం  2. అంతర్వివాహం
3. క్రమానుగత శ్రేణి  4. సమానత్వం

వీటిలో హిందూ వర్ణ వ్యవస్థకు ప్రత్యేకమైనవి ఏవి?
ఎ. 1,2  బి. 2,4
సి. 2,3  డి. 1,4

**8. కింది తెగలలో బహుభర్తృత్వం పాటించే తెగలు ఏవి?** (సివిల్ సర్వీసెస్-2001)

ఎ. తోడ, కోట, భాన, బిల్లు, గోండు
బి. కోట, భాస, తోడ, బిల్లు
సి. తోడ, కోట, భాస
డి. తోడ మాత్రమే

**9. ఐరావతి కార్వే ప్రకారం, క్రింది భాషాప్రాంతాలలో కేంద్రబంధుత్వ మండలి కిందకి వచ్చేవి ఏవి?** (సివిల్ సర్వీసెస్-2001)

ఎ. రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సా
బి. మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
సి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, గుజరాత్
డి. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్

**10. గిరిజనుల మధ్య ఆర్థిక సంబంధాలు ఎక్కువగా దీనిమీద ఆధారపడి ఉంటాయి.** (సివిల్ సర్వీసెస్-2001)

ఎ. షెల్ ద్రవ్యం  బి. జజ్‌మాని వ్యవస్థ
సి. వస్తుమార్పిడి, వినిమయం  డి. రాతిద్రవ్యం

**11. లక్షదీవుల్లోని ముస్లిమ్ సముదాయం అనేది?** (సివిల్ సర్వీసెస్-1999)

ఎ. మాతృవంశీయ బంధుత్వాన్ని, డుయోలోకల్ (ద్విస్థానిక) నివాసాన్ని అనుసరిస్తుంది.
బి. పితృవంశీయ బంధుత్వాన్ని, నూతన స్థానిక నివాసాన్ని అనుసరిస్తుంది.
సి. మాతృవంశీయ బంధుత్వాన్ని, మాతృస్థానిక నివాసాన్ని అనుసరిస్తుంది.
డి. పితృవంశీయ బంధుత్వాన్ని, పితృస్థానీయ నివాసాన్ని అనుసరిస్తుంది.



PREVIOUS QUESTIONS

**12. కింది జాబితాలను సరిగా జతచేయండి. జాబితాల కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి సరయిన సమాధానం ఎంపిక చేయండి?** (సివిల్ సర్వీసెస్-1999)

| జాబితా-1 (వివాహ రూపాలు) | జాబితా-2 (తెగలు) |
|---|---|
| ఎ. మేనమామతో వివాహం | 1. తోడలు |
| బి. పితృవంశీయ బహుభర్తృత్వం | 2. టిబెటిన్‌లు |
| సి. పితృవంశీయ, పితృవంశీయం కాని | 3. కూర్గులు |
| డి. దేవరన్యాయం | 4. కర్ణాటకలోని దేశస్థ బ్రాహ్మణులు |

1. ఎ-1, బి-4, సి-2, డి-3
2. ఎ-4, బి-1, సి-2, డి-3
3. ఎ-4, బి-1, సి-3, డి-2
4. ఎ-1, బి-4, సి-3, డి-2

**13. మేనబిడ్డల (మేనరికం) వివాహరూపంగా 'దూద్ లౌటానా' వీరి వాడుకలో ఉంది.** (సివిల్ సర్వీసెస్-1999)

ఎ. మధ్యప్రదేశ్లోని గోండులు
బి. ఒరిస్సాలోని సంతాలు
సి. చోటానాగపూర్లోని ముండాలు
డి. రాజస్థాన్‌లోని బిల్లులు

**14. కింది జాబితాలను సరిగ్గా జతచేయండి. జాబితాల కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి, సరయిన సమాధానం ఎంపిక చేయండి?** (సివిల్ సర్వీసెస్-1990)

| జాబితా-1 (పేరు/కుటుంబం) | జాబితా-2 (తెగలు/కులాలు) |
|---|---|
| ఎ. తారవార్ | 1. కూర్గులు |
| బి. తారవాడ్ | 2. నాయర్‌లు |
| సి. నోక్నా | 3. గారోలు |
| డి. ఇల్లోమ్ | 4. సంబూద్రులు |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-2, బి-1, సి-3, డి-4
4. ఎ-1, బి-2, సి-4, డి-3

**15. తార్వాడ్‌లో మహిళతో పాటు కింది వారిలో ఎవరెవరు ఉంటారు?** (సివిల్ సర్వీసెస్-1999)

ఎ. ఆమె కుమారులు, కుమార్తెలు, కుమార్తెల కుమార్తెల కుమారులు
బి. ఆమె భర్త, ఆమె కొడుకులు, కొడుకుల కుమార్తెలు, కొడుకులు.
సి. ఆమె కుమార్తెల భర్తలు
డి. ఆమె కొడుకుల భార్యలు, కుమార్తెలు.

**16. కింద జాబితాలను సరిగ్గా జతచేయండి. జాబితాల కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి, సరయిన సమాధానం ఎంపిక చేయండి.** (సివిల్ సర్వీసెస్-1990)

| జాబితా-1 (తెగ) | జాబితా-2 (లక్షణం) |
|---|---|
| ఎ. బిల్లులు | 1. పితృస్వామికం |
| బి. తోడాలు | 2. మాతృస్వామికం |
| సి. ఖాసీలు | 3. బహువివాహం |
| డి. ఒరియాన్ | 4. బహుభర్తృత్వం |

సంకేతాలు -
1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-3, బి-4, సి-2, డి-1
3. ఎ-4, బి-3, సి-2, డి-1
4. ఎ-4, బి-3, సి-1, డి-2

**17. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి. భారత ఇంపీరియల్‌ం గెజిటెడ్ ప్రకారం తెగ అనేది?** (సివిల్ సర్వీసెస్-1990)

1. ఉమ్మడి పేరుగల కుటుంబాల సముదాయం
2. ప్రాచీన ఉత్పత్తి సాధనాలను ఉపయోగించే సముదాయం
3. ఉమ్మడి మాండలికాన్ని (భాషను) మాట్లాడే సముదాయం
4. ఉమ్మడి ప్రవేశాన్ని ఆక్రమించే సముదాయం

పై స్టేట్‌మెంట్లలో సరయినవి ఏవి?
ఎ. 1,2,3,4  బి. 2,3,4
సి. 1,2,4  డి. 1,3,4

**18. భారతదేశంలో నిర్ణీత మైనారిటీ సముదాయాల పరిమాణాలకు సంబంధించిన సరి అయిన అవరోహాలు క్రమాన్ని గుర్తించండి?** (సివిల్ సర్వీసెస్-1998)

ఎ. ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు
బి. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు
సి. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు
డి. క్రైస్తవులు, ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు

**19. కింది షెడ్యూల్డ్ తెగలలో, నిరంతరం జనాభా పతనం ఉన్న తెగ ఏది?** (సివిల్ సర్వీసెస్-1998)

ఎ. మేనా  బి. గోండు
సి. ఒంగె  డి. ముండా

**20. వేదకాలంలో భారతస్త్రీ యొక్క అంతస్థు ఏ విధంగా ఉండేది?**

ఎ. చాలా తక్కువ స్థాయి
బి. కొంతవరకు ఉన్నతస్థాయి
సి. పురుషుల కంటే ఉన్నత స్థాయి
డి. సరిపోల్చలేని స్థాయి

**21. కింద జాబితాలను సరిగ్గా జతచేయండి. జాబితాల కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించి, సరయిన సమాధానం ఎంపిక చేయండి.** (సివిల్ సర్వీసెస్-1997)

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| ఎ. కదర్‌లు | 1. భ్రాతృ, బహుభార్యత్వం |
| బి. కొరగాలు | 2. కులం |
| సి. తోడలు | 3. వర్గ చైతన్యం |
| డి. ట్రోబ్రియాండ్‌లు | 4. మంగోలాయిడ్ లక్షణాలు |
| | 5. నీగ్రోయిడ్ లక్షణాలు |

సంకేతాలు -
1. ఎ-5, బి-3, సి-2, డి-4
2. ఎ-5, బి-4, సి-1, డి-3
3. ఎ-3, బి-2, సి-4, డి-1
4. ఎ-4, బి-3, సి-2, డి-1

**22. ముస్లిం వివాహంలో విడాకుల సమయంలో వరుడు, వధువుకు చెల్లించవలసిన మొత్తాన్ని ఏమంటారు?** (సివిల్ సర్వీసెస్-1997)

ఎ. తలాఖ్  బి. మెహర్
సి. ఖుల  డి. దహేజ్

**23. ముస్లిం లా ప్రకారం మెహర్ అనేది** (సివిల్ సర్వీసెస్-1997)

ఎ. విడాకులు తీసుకొన్నట్లయితే వధువుకు చెల్లించాలని వివాహ సమయంలో నిర్ణయించిన మొత్తం
బి. మత పెద్దకు చెల్లించిన వివాహ మహోత్సవ ఖర్చులు
సి. భార్యను నిరాదరించినందుకు సముదాయానికి చెల్లించిన జరిమానా
డి. భర్తను వదిలిపెట్టినందుకు భార్య చెల్లించిన జరిమానా

**24. ఈ క్రింది వాటిలో ఏది ఆధునిక కుటుంబం యొక్క లక్షణం కాదు?**

ఎ. ఆర్థిక స్వతంత్ర్యం
బి. మతపరమైన నియంత్రణ క్షీణత
సి. స్త్రీలకు అధిక స్వేచ్ఛ
డి. పెరిగిన ధార్మికపరమైన, మతపరమైన భావన

**25. ఈ క్రింది వాటిలో ఏది సాంఘికీకరణ సాధనం కాదు?**

ఎ. కుటుంబం
బి. సమ సమూహం (పీర్ గ్రూప్)
సి. పాఠశాల  డి. న్యాయవ్యవస్థ

**జవాబులు :**

1)డి 2)2 3)బి 4) బి
5)డ 6)4 7)సి 8 ) డి
9)ఎ 10)సి 11)సి 12)2
13)ఎ 14)3 15)ఎ 16)2
17)డి 18)సి 19)సి 20)సి
21)2 22)బి 23)ఎ
24)డి 25)డి



Pradeep Kumar

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2024 మస్కట్ఏది?**
1. బెంగాల్ టైగర్
2. మంచు చిరుత
3. హంగూల్
4. ఆర్కిటిక్ ఫాక్స్

**2. ఇటీవల వార్తల్లో చూసిన కరైవెట్టి పక్షుల అభయారణ్యం మరియు లాంగ్‌వుడ్ షోలా రిజర్వ్ ఫారెస్ట్ ఏ రాష్ట్రంలో ఉన్నాయి?**
1. తమిళనాడు
2. ఆంధ్రప్రదేశ్
3. గుజరాత్
4. కర్ణాటక

**3. ఇటీవల వార్తల్లో చూసిన 'మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్-AICTE ఇన్వెస్టర్ నెట్‌వర్క్' ప్రధాన లక్ష్యం ఏమిటి?**
1. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అందించడం
2. విద్యా రంగాన్ని డిజిటలైజ్ చేయడం
3. ఎడ్యు-టెక్ ఆవిష్కర్తలకు మద్దతు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం
4. విద్యార్థులకు యోగా విద్యను ప్రోత్సహించడం

**4. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో అంచనా వేసిన మొత్తం వ్యయం ఎంత?**
1. రూ 47.66 లక్షల కోట్లు
2. రూ 33.56 లక్షల కోట్లు
3. రూ 48.20 లక్షల కోట్లు
4. రూ 45.15 లక్షల కోట్లు

**5. అంతరించిపోతున్న అటవీ గుడ్లగూబ, ఇటీవల ఏ టైగర్ రిజర్వ్‌లో కనిపించింది?**
1. పెంచ్ టైగర్ రిజర్వ్
2. మెల్ఘాట్ టైగర్ రిజర్వ్
3. బోర్ టైగర్ రిజర్వ్
4. వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వ్

**6. ఇటీవల, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (UPI) చెల్లింపు వ్యవస్థను ఆమోదించిన మొదటి యూరోపియన్ దేశం ఏది?**
1. జర్మనీ
2. ఇటలీ
3. ఫ్రాన్స్
4. స్పెయిన్


**7. ఇటీవల వార్తల్లో కనిపించిన లాంటానా కమరా (లాంటానా) అంటే ఏమిటి, కింది వాటిలో దేనికి చెందినది?**
1. పుష్పించే మొక్క
2. సీతాకోకచిలుక
3. చేప
4. కప్ప


**8. అంతరిక్షంలో అత్యధిక సమయం గడిపినందుకు ఇటీవల ఏ రష్యన్ వ్యోమగామి రికార్డు సృష్టించారు?**
1. సెర్గీ క్రికలేవ్
2. యూరి మాలెంచెంకో
3. యెలెనా సెరోవా
4. ఒలేగ్ కోనోనెంకో

**9. ఇటీవల మరణించిన హగే గింగోబ్ ఏ దేశానికి అధ్యక్షుడిగా ఉన్నారు?**
1. అంగోలా
2. బోట్స్వానా
3. జాంబియా
4. నమీబియా

**10. భారతదేశం యొక్క మొదటి డిజిటల్ నేషనల్ మ్యూజియం ఆఫ్ ఎపిగ్రఫీ' ఎక్కడ ప్రారంభించబడింది?**
1. హైదరాబాద్
2. బెంగళూరు
3. చెన్నై
4. జైపూర్

**11. ఇటీవల, దేశంలో మొట్టమొదటి దేశీయంగా రూపొందించిన 155 స్మార్ట్ మందుగుండు సామగ్రిని రూపొందించడానికి మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్‌తో ఏ ఇన్‌స్టిట్యూట్ సహకరించింది?**
1. కాన్పూర్
2. మద్రాస్
3. ఢిల్లీ
4. బాంబే




## ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2024 మస్కట్ ఏది..?

**12. 6వ 'ప్రపంచ ప్రభుత్వ శిఖరాగ్ర సదస్సు' ఎక్కడ జరుగుతోంది?**
1. దుబాయ్
2. పారిస్
3. బెల్జియం
4. అబుదాబి

**13. ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న 'ముఖ్యమంత్రి వయోశ్రీ యోజన' ఏ రాష్ట్రం ద్వారా ప్రారంభించబడింది?**
1. కేరళ
2. గుజరాత్
3. మహారాష్ట్ర
4. ఉత్తర ప్రదేశ్

**14. వార్తల్లో కనిపించే వ్యాక్సిన్ సేఫ్టీ నెట్ (VSN), ఏ సంస్థ యొక్క చొరవ?**
1. UNICEF
2. WHO
3. UNFPA
4. UNDP

**15. ఇండియా ఎనర్జీ వీక్ 2024ను భారత ప్రధాని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
1. గుజరాత్
2. రాజస్థాన్
3. మధ్యప్రదేశ్
4. గోవా

**16. మొబైల్ హెల్త్ (ఎం-హెల్త్) కార్యక్రమం అయిన కిల్కారి కార్యక్రమం ఇటీవల ఏ రాష్ట్రాల్లో ప్రారంభించబడింది?**
1. ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్
2. బీహార్ , జార?ండ్
3. గుజరాత్ , మహారాష్ట్ర
4. రాజస్థాన్ , కర్ణాటక

**17. ఇటీవల వార్తల్లో చూసిన 'ప్యూర్ ఫర్ ష్యూర్' చొరవ కింది వాటిలో దేనికి సంబంధించినది?**
1. CNG
2. LPG
3 సౌర శక్తి
4 పవన శక్తి

**18. ఇటీవల, ఏ దేశం తన సరికొత్త అంటార్కిటిక్ పరిశోధనా కేంద్రమైన క్విన్లింగ్ సౌకర్యాన్ని ప్రారంభించింది?**
1. రష్యా
2. చైనా
3.USA
4. భారతదేశం

**19. సుగంధ ద్రవ్యాలు మరియు వంట మూలికలపై కోడెక్స్ కమిటీ (CCSCH) 7వ సెషన్ ఎక్కడ జరిగింది?**
1. కొచ్చి
2. తిరువనంతపురం
3. జైసల్మేర్
4. కచ్

**20. ఇటీవల వార్తల్లో కనిపించిన 'వ్యోమిత్ర' రోబోట్ ఏ అంతరిక్ష యాత్రతో సంబంధం కలిగి ఉంది?**
1. ఆదిత్య - L1
2. గగన్‌యాన్
3. చంద్రయాన్ 3
4. చంద్రయాన్ 2

**21. ప్రతిష్ఠాత్మక మహా గౌరవ్ అవార్డు 2024 ఎవరికి లభించింది?**
1. నిఖిల్ ముకుంద్ వాఘ్
2. నాగరాజ్ మంజులే
3. అల్ఫియా పఠాన్
4. విజయ్ సురాసే

**22. ఇటీవల వార్తల్లో పేర్కొన్న 'మనటీస్' అంటే ఏమిటి?**
1. పెద్ద జల క్షీరదాలు
2. ఆక్రమణ మొక్కలు
3. గ్రహశకలం
4. పురాతన నీటిపారుదల వ్యవస్థ

**23. వీట్ బ్లాస్ట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, గోధుమ పంటకు వచ్చే వ్యాధి కింది వాటిలో దేని వల్ల వస్తుంది?**
1. ఫంగస్
2. బాక్టీరియా
3. హెల్మిన్త్స్
4. వైరస్

**24. బాల కార్మికులను రక్షించేందుకు ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ఆపరేషన్ స్మైల్ ఎక్స్'ని ప్రారంభించింది?**
1. రాజస్థాన్
2. ఉత్తర ప్రదేశ్
3. తెలంగాణ
4. కర్ణాటక

**25. IEDSS పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు అధికారులను ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది?**
1. కర్ణాటక
2. మహారాష్ట్ర
3. గుజరాత్
4. ఉత్తర ప్రదేశ్

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)1, 5)2, 6)3, 7)1, 8)4, 9)4, 10)1, 11)2, 12)1, 13)3, 14)2, 15)4, 16)3, 17)2, 18)2, 19)1, 20)2, 21)1, 22)1, 23)1, 24)3, 25)1



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S.V.అకాడమీ,
తిరుపతి.

## 6100 పోస్టులతో డీఎస్సీ 2024 నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగార్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న డీఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ డీఎస్సీ నోటిఫికేషన్‌లోని మొత్తం 6100 పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్‌జీటీ పోస్టులు, 1,264 టీజీటీ పోస్టులు, 215 పీజీటీ పోస్టులు, 42 ప్రిన్సిపాల్ పోస్టులు ఉన్నాయి.

**ముఖ్య వివరాలు**
- ఫిబ్రవరి 12వ తేదీ నుంచి ఏపీ డీఎస్సీ 2024 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 22వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మార్చి 5 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.
- సెషన్ 1 ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకుబీ సెషన్ 2 పరీక్ష మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది.
- మార్చి 31న ప్రాథమిక కీ విడుదల చేస్తారు. ఏప్రిల్ 1వ తేదీన కీ పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తారు. ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు.
- ఈ డీఎస్సీలో ఎంపికైన వారికి జూన్ 8న పోస్టింగులు ఇవ్వనున్నారు.
- ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ టీసీఎస్‌తో ఒప్పందం కుదుర్చుకోనుంది.

**అర్హతలు:**
- పేపర్‌ను బట్టి ఇంటర్మీడియట్, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీతో పాటు డీఈడీ/ బీఈడీ/ లాంగ్వేజ్ పండిట్ లేదా తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి. 2023-24 విద్యాసంవత్సరం చివరి ఏడాది చదివే అభ్యర్థులూ అర్హులే. కమ్యూనిటీ వారీ ఉత్తీర్ణతా మార్కులు ఓసీ(జనరల్)- 60 శాతం మార్కులు ఆపైన, బీసీ-50 శాతం మార్కులు ఆపైన, ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్/ ఎక్స్‌సర్వీస్‌మెన్-40శాతం మార్కులు ఆపైన ఉండాలి.

**గరిష్ట వయోపరిమితి**
- జనరల్‌అభ్యర్థులకు 44 సంవత్సరాలు, ఎస్సీ.ఎస్టీ,బీసీ అభ్యర్థులకు 49సంవత్సరాలు,



- ట్రైన్డ్ గ్రాడ్యుఏట్ టీచర్ (టీజీటీ),పోస్టు గ్రాడ్యుఏట్ టీచర్(పీజీటీ)పోస్టులను జోనల్ స్థాయిలో భర్తీ చేస్తారు.
- ప్రిన్సిపల్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో భర్తీ చేస్తారు.
- 2018 సిలబస్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు జరుగనున్నాయి. cse.apgov.in వెబ్‌సైట్‌లో వివరాలు ఉంచారు.

**అప్రెంటిస్‌షిప్ విధానం అమలు:**
- ఈసారి కొత్తగా 12ఏళ్ల క్రితం తొలగించిన అప్రెంటిస్‌షిప్ విధానాన్ని తీసుకురానున్నారు. రాత పరీక్షలో ఎంపికైన టీచర్లకు రెండేళ్లపాటు గౌరవవేతనానికి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. రెండేళ్ల తర్వాత పూర్తిస్థాయి స్కేల్ వస్తుంది. ఈ అప్రెంటిస్ షిప్ సమయంలో ఎవరైనా ఏపీ ఉద్యోగుల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రభుత్వం భావిస్తే వారి అప్రెంటిస్‌షిప్ సమయాన్ని పెంచే అవకాశం ఉంటుంది. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. అభ్యర్థులు దీనిని వ్యతిరేకిస్తున్నారు.

# AP Inter ECONOMICS IMP Questions

## Junior Inter Economics Important Questions

**10 Marks Questions:**

1. Explain various methods of measurement (computation) of National Income? (, March-2015)
2. Explain the different forms of Price Elasticity of Demand. (May.2011)
3. Describe the Internal and External Economies?
4. Critically examine the law of variable proportions?(May-2013, March-2015)
5. Explain the law of returns to scale? (March-2012, March-2013)
6. Explain the classifications of Markets? (March-2012)
7. What is perfect Market? Explain how Price is determined under Perfect Market? (March-2011, May.2012, March-2013)
8. What is Monopoly? Explain how price determination under Monopoly.
9. Explain the Keynesion theory of Employment? (March-2013, May-2013, March-2015)
10. Explain law of Diminishing Marginal Utility? (Mar.2011, May-13, March-2015)
11. Explain law of Equi Marginal Utility? (June-2010)

**5 Marks Questions :**

1. Explain Law of Demand and exceptions to the Law of Demand? (May-2013, Mar.-2015)
2. Why does a Demand curve has a negative slope? (March-2010, March-2013, May-13)
3. Distinguish between 'Micro' and 'Macro' Economics. (March-2015)
4. Explain the Robbin's definition of Economics.
5. What is Utility? Explain various types of Utility? (June-2010, May-2012, March-2013)
6. Explain the factors that determine Demand? (March-2010, March.2012, May.2012)
7. What are the factors determining Elasticity of Demand? (March-2011)
8. Describe Income and Cross Elasticity of Demand.
9. What is National Income? Explain various components of National Income? (Jun.2010)
10. Characteristic features of monopolistic competition.
11. Compare Perfect Competition and Monopoly.
12. What are the factors that determine the factor prices.
13. Explain the Ricardian theory of EconomicRent? March-2012, May2012)
14. Explain the factors determing Real Wages? (Mar.2013, May.13)
15. "Supply creates its own demand". Comment on the statement. (May-2011, March-2015)
16. List out various items of Public Expenditure.
17. Define the causes of Inflation.
18. State any three major functions of Central Bank.
19. Explain the difficulties of Barter System.
20. Explain the functions of Money ? (Mar.-2011, May-2011, Mar.2012, May. 2012, Mar.-13)
21. Explain various kinds of deposits accepted by Commercial Banks? (June-2010)

**2 Marks Questions**

1. Micro Economics (Mar.2010, Jun. 2010)
2. Macro Economics (Mar.2011, Jun. 2011, Mar.2012, May-2013)
3. Wealth concept
4. Value concept
5. Problems of an economy
6. Marginal Utility (Jun.2011)
7. Budget Line (or) Price Line (Mar.2011,




Jun.2011, Mar-2015)
8. Indifference curve
9. Individual Demand Schedule
10. Demand Function
11. Veblen Goods (or) Prestigious Goods
12. Economic Statistics
13. Cross demand
14. Complementary goods
15. Cross Elasticity of Demand.
16. Characteristics of Land
17. Division of Labour
18. Supply function
19. Money costs
20. AC and MC relationship
21. AR and MR in perfect competition
22. AR and MR in Monopoly
23. What is Market? (Jun.2011)
24. Time based Markets
25. Monopolistic Competition (May-13)
26. Oligopoly (March-2013)
27. Duopoly (March-2010, May-2013)
28. Quasi Rent (Mar.10, March-2013, May-2013)
29. Transfer Earnings
30. Money Wages (Mar.-2010,12, 2013)
31. Real Wages (March-2015)
32. Gross Interest
33. Net Interest (Mar.2011)
34. Gross Profit (March-2013)
35. Clearance house
36. Cost-push and demand-pull inflation
37. What is dispersion?
38. Explain the utility of coefficient of variation.
39. Arithmetic Mean
40. Marginal Rate of Substitution
41. Market demand schedule
42. Giffen's Paradox (or) Giffens Goods
43. GNP (Mar.2012, March-2015)
44. GNP at factor cost
45. GDP
46. NNP at factor cost
47. PercapitaIncome(Mar.2013, May.2013)
48. Note Issue
49. Income Demand
50. Net Profit (March-2013)
51. Risk theory
52. Uncertainty theory

## Senior Inter Economics Important Questions

**10 Marks Questions**


1. Explain the importance of Agriculture in Economic Development
2. Describe the causes for low productivity in Agriculture and what are the measures required to improve theproductivity in agriculture sector?
3. How do you reduce inequalities in the distribution of Income and Wealth?
4. Bring out some of the poverty alleviations programmes undertaken by the Government of India.
5. Explain the causes of unemployment in India and what measures suggest to reduce unemployment in India?
6. Assess the impact of Green Revolution on Indian Economy.
7. Critically examine the Industrial Policy Resolution, 1991.
8. Describe the role of small scale industries in Indian economy.
9. Explain factors hindering economic development.
10. Analyze critically the characteristics of developing economics with special reference to India.
11. What are the different indices to measure human development? Explain them.

**5 Marks Questions**

1. Explain the importance of Tertiary Sector.
2. Explain the importance of tourism in India's economic development.
3. Write a note on Science & Technology.
4. Discuss the agricultural economy of A.P.
5. Examine the cropping pattern in India
6. Describe the strategies for attaining food security.
7. Identify the major industries in India.
8. Indicate the measures to solve the problems of small scale industries.
9. What are the causes of sickness of small scale industries in India?
10. Write a brief note on regional imbalances.
11. Discuss merits and demerits of disinvestment policy (or) privatization.
12. Describe the functions of GATT.
13. Describe the sectoral contributions to the Indian National Income.
14. Write a note on NITI AYOG.
15. What are the major causes for inequalities in the distribution of Income and Wealth?
16. Examine the different types of Unemployment.
17. Explain briefly different concepts of planning.
18. Discuss the types of pollutions.
19. Point out the reasons for environmental degradation.

**2 Marks Questions**

1. Multi-Dimensional Poverty Index
2. Balanced regional development
3. Sustainable Development
4. Reasons for rural - urban imbalances
5. Land Degradation
6. Concept of food security
7. Inclusive Growth
8. H.D.I. 6
9. Literacy Rate
10. National Rural Health Mission
11. Economic Growth
12. Economic Development
13. Human Capital
14. Human Poverty Index
15. Relative Poverty
16. Extractive Industry
17. IT Industry
18. Industrial Policy Resolution 1956
19. Small Industries Development Bank of India
20. Tertiary Sector
21. Infrastructure
22. Commercial Banks 58. IRDA
23. LIC
24. Domestic Tourism
25. International Tourism
26. MFN
27. TRIMs
28. Balance of Payments
29. Density of Population
30. Kalyana Lakshmi Pathakam
31. Mission Kakatiya
32. Swatch Telangana
33. Banking in Telangana
34. Alternative sources of Energy
35. Rural - Urban disparities
36. Railways in Telangana
37. Food Corporation of India (FCI)
38. Inclusive Growth
39. Types of Environment
40. Environmental Degradation
41. Liberalization
42. Privatization
43. GATT Objectives
44. WTO Objectives
45. Green Revolution
46. Industrial backwardness
47. Economic Infrastructure



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering College, Angallu


# ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2024-25



ఆంధ్రప్రదేశ్‌లో **2024-25** ఆర్థిక సంవత్సరానికి రూ.**2,86,389** కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.**2,30,110** కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.**30,530** కోట్ల మూలధన వ్యయంతో పద్దును ప్రతిపాదించారు. రూ.**24,758** కోట్ల రెవెన్యూ లోటు, రూ.**55,817** కోట్ల ద్రవ్యలోటును అంచనా వేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో **3.51** శాతం మేర ద్రవ్యలోటు, **1.56** శాతం రెవెన్యూ లోటు ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై నెలల వరకే ఆమోదం తీసుకుంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

**బడ్జెట్ ముఖ్యాంశాలు...**


రూ.2,30,110 కోట్ల రెవెన్యూ వ్యయం
రూ.30,530 కోట్ల మూలధన వ్యయం
రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు
రూ.55,817 కోట్ల ద్రవ్యలోటు అంచనా
రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.51 శాతం మేర ద్రవ్యలోటు
జీఎస్‌డీపీలో 1.56 శాతం మేర రెవెన్యూ లోటు ఉంటుందని అంచనా.




గత ఐదేళ్లల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటుగా సాధించిన విజయాలను ప్రసంగంలో ప్రస్తావించారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.. ఆయన మాటల్లో ఆ విజయాలు ఇలా ఉన్నాయి.

" వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ లాంటి దార్శనికుల ఆలోచనలతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. రాష్ట్ర సమస్యల్ని పాత, మూసపద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంభించాం. పాలనా వికేంద్రీకరణ ద్వారా పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా మా ప్రభుత్వ చర్యలు తీసుకుంది. పాలనా విభాగాలను పునర్‌వ్యవస్థీకరించి అన్ని వర్గాల వారికీ సాధికారిత అందించాం. విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సిద్ధం చేసేలా ఆంగ్ల మాధ్యమ విద్యను మా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 1000 పాఠశాలల్లోని 4,39,395 మంది విద్యార్థులను సీబీఎస్ ఈ పరిధిలోకి తీసుకొచ్చాం. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ పాఠ్యప్రణాళిక, ప్రతి విద్యార్థికి టోఫెల్ ధృవీకరణ పత్రాన్ని అందించేలా ప్రయత్నం. కొత్త పారిశ్రామిక విధానంతో సంపన్న ఆంధ్రా, రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో భూభద్ర ఆంధ్రాగా ఏపీ మారింది"- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి

- 2018-19 సంవత్సరంలో 11% రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటుతో 14వ స్థానంలో ఉండగా.. 2023 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటు 16.2%నికి పెరగటం వలన 4వ స్టానానికి పురోగతి.
- 2020-21 ఆర్థిక సంవత్సరంలో జరిపిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, సులభతర వాణిజ్యంలో మన రాష్ట్రం అగ్రస్థానం కైవసం చేసుకుంది.
- 2018-19 సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు 8.3 శాతంతో 12వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు రాష్ట్రం 13% వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో 6వ స్థానంలో ఉంది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని రైతులందరికీ వర్తింపచేసిన మొదటి, ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- రాష్ట్రంలో 13 లక్షల 5 వేల మంది రైతులకు సేవలను అందిస్తూ, రైతు భరోసా కేంద్రాలు ప్రపంచ బ్యాంకుచే ప్రశంసలు అందుకున్నాయి. సూక్ష్మ నీటిపారుదల పద్ధతి అమలులో రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. అంతే కాకుండా దేశంలోని మొదటి 15 జిల్లాలలో, 6 జిల్లాలు రాష్ట్రం నుంచే ఉన్నాయి.
- రాష్ట్రం మొత్తం చేపల ఉత్పత్తిలో 30% వాటాతో.. మొత్తం సముద్ర ఆహార ఎగుమతులలో 31%తో దేశంలోనే ముందంజలో ఉంది. అందుకు ఫలితంగా 2023 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వంచే ఉత్తమ సముద్ర తీర రాష్ట్రంగా అవార్డును అందుకుంది.
- పుంగనూరు పశువులను సంరక్షిస్తున్నందుకుగాను, శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం, తిరుపతి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్) నుంచి బ్రీడ్ కన్సర్వేషన్ అవార్డును అందుకుంది.
- వ్యవసాయ మార్కెట్ కమిటీలలో షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల, వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. జాతీయ ఆహార భద్రతా చట్టం అమలులో రాష్ట్రం 3వ స్థానంలో ఉంది.
- కొత్త సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల రిజిస్ట్రేషన్లు 2020 సంవత్సరంలో 65,174 నమోదు కాగా.. 2023 సంవత్సరంలో ఈ రిజిస్ట్రేషన్‌లు 7 లక్షల 20 వేలకు పెరిగాయి.
- రాష్ట్రంలో 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి క్రింద ఉప్పాడ జమ్దానీ చీరలకు బంగారు బహుమతిని పొందటమే కాకుండా, చేనేత ఉత్పత్తుల క్రింద మరో నాలుగు అవార్డులను అందుకుంది. ప్రధాన మంత్రి పట్టణ ఆవాస యోజన క్రింద ఉత్తమ పనితీరు అవార్డును ఆంధ్రప్రదేశ్ అందుకుంది. అదే విధంగా, రాష్ట్రానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు ప్రధానమంత్రి నుంచి ఉత్తమ గృహ నిర్మాణ అవార్డులను అందుకున్నారు.
- మైక్రోసాఫ్ట్, జిందాల్, రిలయన్స్, అదానీ, లారస్ సింథసిస్, TCS, Infosys, Hero వంటి అనేక దిగ్గజ పరిశ్రమలు గత నాలుగేళ్లలో రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయి. రాష్ట్రంలో 2022 సంవత్సరానికి గాను, అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల జాబితాలో 3వ స్థానాన్ని పొందింది.
- విశాఖలోని రుషికొండ బీచ్ అత్యంత పర్యావరణ అనుకూలమైన బీచ్‌గా "బ్లూ ఫ్లాగ్ లేబుల్‌ను పొందింది. 2023 సంవత్సరానికిగాను ఉత్తమ పర్యాటక గ్రామంగా లేపాక్షి కేంద్ర ప్రభుత్వ అవార్డు పొందింది.
- ఆంధ్రప్రదేశ్ క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధనం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించడం, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతలను నెరవేర్చుటం, ఇంధనం మరియు మౌలిక సదుపాయాల వినియోగం అనే మూడు అంశాలకుగాను, రాష్ట్రం 15వ ఎనర్షియా అవార్డు-2023 క్రింద మూడు అవార్డులను అందుకుంది. పాలసముద్రంలో అత్యాధునిక వసతులతో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్ డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ ప్రాంగణాన్ని స్థాపించడంలో ప్రభుత్వం మద్దతు ఇచ్చింది.




# తెలంగాణ బడ్జెట్ 2024-25

**2024-25 సంవత్సరానికిగాను తెలంగాణ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశపెట్టారు. శాసనమండలిలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశపెట్టారు. మెత్తం బడ్జెట్ రూ.2,75,891కోట్లు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు.**

మొత్తం బడ్జెట్‌లో శాఖల వారిగా నిధుల కేటాయింపుల వివరాలు ఇలా ఉన్నాయి.

- ఆరుగ్యారెంటీ పథకాల అమలు కోసం రూ.53,196 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ.2543కోట్లు
- ఐటీ శాఖకు రూ.774కోట్లు.
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.40,080కోట్లు
- పురపాలక శాఖకు రూ.11692కోట్లు
- మూసీ రివర్ ఫ్రాంట్‌కు వెయ్యి కోట్లు
- వ్యవసాయ శాఖకు రూ.19746 కోట్లు
- ఎస్సీ,ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు
- ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు
- ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు
- మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు
- బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు.
- బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు
- విద్యా రంగానికి రూ.21389 కోట్లు.
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు.
- యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
- వైద్య రంగానికి రూ.11500 కోట్లు
- విద్యుత్ - గృహ జ్యోతికి రూ.2418కోట్లు.
- విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు.
- గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు.
- నీటిపారుదలశాఖకు రూ.28024కోట్లు కేటాయించారు.

**బడ్జెట్ సమగ్ర స్వరూపం** (రూ. కోట్లలో)

| | 2022-23 (వాస్తవ) | 2023-24 (వాస్తవ) | 2023-24 (సవరించిన అంచనా) | 2024-25 (బడ్జెట్ అంచనా) |
|---|---|---|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 1,59,350 | 2,16,566 | 1,78,173 | 2,05,601 |
| మూలధన వసూళ్లు | 45,143 | 73,106 | 47,175 | 68,585 |
| మొత్తం వసూళ్లు | 2,04,493 | 2,89,672 | 2,25,348 | 2,74,186 |
| రెవెన్యూ వ్యయం | 1,53,406 | 2,11,685 | 1,69,141 | 2,01,177 |
| మూలధన వ్యయం | 17,881 | 37,525 | 24,178 | 29,669 |
| రుణాలు, అడ్వాన్సులు | 21,248 | 28,479 | 18,699 | 28,043 |
| రుణాల చెల్లింపు | 11,987 | 12,607 | 12,606 | 17,002 |
| మొత్తం వ్యయం | 2,04,522 | 2,90,296 | 2,24,624 | 2,75,891 |
| రెవెన్యూ మిగులు | 5,943 | 4,881 | 9,031 | 4,424 |
| ద్రవ్య లోటు | 32,856 | 38,234 | 33,785 | 53,227 |

**బడ్జెట్ ముఖ్యాంశాలు...**

- 6 గ్యారంటీల అమలుకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుంది. మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీకి అవసరమైన నిధులు అందిస్తారు. గృహ జ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తో పాటు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తారు.
- హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా మారుస్తారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి మూసీ ప్రక్షాళనతో పాటు మూసీ పరివాహక ప్రాంతాన్ని ఉపాధికల్పన జోన్‌గా మారుస్తారు. మూసీనదిని ప్రక్షాళన కోసం రూ.1000కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు.
- రైతుబంధు పథకంతో గతంలో పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారు. సాగుచేయని, సాగుకు పనికిరాని కొండలు, గుట్టలు, చివరికి రోడ్లు ఉన్న స్థలానికీ రైతుబంధు సాయం అందించారు. ఇకపై సాగుచేసే భూములకే రైతుభరోసా కింద సాయం చేస్తారు. ఎకరానికి రూ.15వేల చొప్పున అందిస్తారు. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తారు.
- రైతులకు రూ.2 లక్షల దాకా రుణమాఫీ కోసం త్వరలోనే కార్యాచరణ చేపడతారు. ప్రతి పంటకూ మద్దతు ధర కల్పిస్తారు. బెంగాల్‌లో అమలవుతున్న పంటల బీమాను అధ్యయనం చేసి అమలు చేస్తారు. కౌలు రైతులకు కూడా బీమా అందిస్తారు. రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణ పెంచడానికి చర్యలు తీసుకుంటున్నారు. ధరణిపై కమిటీ వేశారు.
- ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లేన్ రహదారి సౌకర్యం ఏర్పాటు చేస్తారు. రీజినల్ రింగురోడ్డుకు భూసేకరణకు నిధులు కేటాయిసారు.
- ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇస్తారు. స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల సాయం అందిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు కోసం రూ.7740 కోట్లను కేటాయిస్తారు.
- కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు ఇస్తున్న రూ.లక్ష నగదుకు అదనంగా తులం బంగారం ఇస్తామని ఎన్నికల వేళ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దీని అమలుకు చర్యలు చేపడతారు.

**నిరుద్యోగులకు ప్రాధాన్యం**

- బడ్జెట్‌లో నిరుద్యోగులకు ప్రాధాన్యం కల్పించారు. టీఎస్‌పీఎస్సీకి బడ్జెట్‌లో రూ.40 కోట్లు కేటాయించారు. జాబ్ క్యాలెడర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తారు. త్వరలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తారు. త్వరలో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ చేస్తారు. గ్రూప్-1లో అదనంగా 64 ఉద్యోగాలని చేర్చి నూతన నోటి ఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు.

# విద్య, ఉద్యోగ సమాచారం




**యూజీ నీట్ రాతపరీక్ష మే 5న**

దేశ వ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్(నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్) యూజీ పరీక్షను మే 5వ తేదీన నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 9 నుంచి మార్చి 9వ తేదీ రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇంగ్లీష్, హిందీ, తెలుగుతో పాటు మొత్తం 13 భాషల్లో పెన్ను, పేపర్ విధానంలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు.

జనరల్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ. 1700 కాగా, జనరల్ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ-ఎన్సీఎల్ అభ్యర్థులకు రూ. 1600, ఎస్సీ, ఎస్టీ/దివ్యాంగులు/థర్డ్ జండర్ అభ్యర్థులు రూ. 1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్, పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని త్వరలోనే వెల్లడించనున్నారు. నీట్ పరీక్ష మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు జరగనుంది. తదితర వివరాల కోసం https://nta.ac.in/medicalexam అనే వెబ్‌సైట్‌ను సంప్రదించొచ్చు.

**ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్‌లో 224 పోస్టులు**

మెకాట్రానిక్, మెటీరియల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ప్లంబర్, టర్నర్, కార్పెంటర్, వెల్డర్ తదితర విభాగాలలో సైంటిస్ట్/ ఇంజినీర్, టెక్నికల్ అసిస్టెంట్, సైంటిఫిక్ అసిస్టెంట్, లైబ్రరీఅసిస్టెంట్, టెక్నీషియన్-బి/ డ్రాఫ్ట్స్‌మ్యాన్-బి, ఫైర్‌మ్యాన్-ఎ పోస్టుల భర్తీకి బెంగళూరులోని ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ (యూఆర్ఎస్సీ) ప్రకటన విడుదల చేశాయి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను బట్టి 10వ తరగతి, ఇంటర్, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, డ్రైవింగ్ లైసెన్స్, పని అనుభవం ఉండాలి. దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభంకాగా.. మార్చి01 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 224

**అర్హతలు** : పోస్టులను బట్టి 10వ తరగతి, ఇంటర్, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణత, డ్రైవింగ్ లైసెన్స్, పని అనుభవం ఉండాలి.

**ఎంపిక** : రాత పరీక్ష, సీబీటీ, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ద్వారా ఎంపిక ఉంటుంది.

దరఖాస్తుకు ప్రారంభ తేదీ : ఫిబ్రవరి 10

దరఖాస్తులకు చివరితేదీ : మార్చి 01

**వెబ్‌సైట్** : https://www.isro.gov.in/Careers.html

**ఐడీబీఐ బ్యాంకులో 500 అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు**

అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం, టెక్నికల్ నాలెడ్జ్ కలిగి ఉండాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 12 నుంచి ప్రారంభంకానుండగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 500 పోస్టులను భర్తీ చేస్తున్నది. విద్యార్హతలు, అనుభవం, గ్రూప్ డిస్కషన్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఇందులో ఎంపికైన వారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పాటు పీజీడీబీఎఫ్‌లో శిక్షణ ఇస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకున్నవారికి పీజీడీబీఎఫ్ సర్టిఫికేట్‌తోపాటు జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ (గ్రేడ్-ఓ) ఉద్యోగం లభిస్తుంది.

**అర్హతలు** : గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం, టెక్నికల్ నాలెడ్జ్ కలిగి ఉండాలి. వయస్సు : 21-25 ఏండ్ల మధ్య ఉండాలి.

ఆన్‌లైన్ లో దరఖాస్తు ప్రారంభ తేదీ : ఫిబ్రవరి 12

దరఖాస్తు చివరితేదీ : ఫిబ్రవరి 26

దరఖాస్తు ఫీజు: రూ. 1000

పూర్తి వివరాల కొరకు వెబ్‌సైట్ చూడండి: https://www.idbibank.in/

**ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో 260 నావిక్ పోస్టులు**

నావిక్ జనరల్ డ్యూటీ పోస్టుల భర్తీకి ఇండియన్ కోస్ట్ గార్డ్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10+2 (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. ఈ పోస్టుల కోసం అభ్యర్థులు 4 దశలను దాటాల్సి ఉంటుంది. అభ్యర్థులు మొదటి దశలో రాత పరీక్ష రెండవ దశలో ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ మూడవ దశలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ నాలుగవ దశలో తుది మెరిట్ జాబితా ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభంకానుండగా.. ఫిబ్రవరి 27 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం పోస్టులు : 260

**అర్హతలు:** దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10ం2 (మ్యాథ్స్, ఫిజిక్స్) ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

పరీక్ష ఫీజు: రూ. 300



ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రారంభతేదీ : ఫిబ్రవరి 13

దరఖాస్తు చివరితేదీ : ఫిబ్రవరి 27

వెబ్‌సైట్: www.joinindiancoastguard.cdac.in.

**జేఈఈ మెయిన్-1 ఆన్సర్ కీ విడుదల**

దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీ విడుదలైంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ పరీక్షలను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ కీని విడుదల చేసింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ కీలతోపాటు రెస్పాన్స్ షీట్‌లను అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కీపై అభ్యంతరాలు ఉంటే ప్రతి ప్రశ్నకు రూ. 200 ఫీజుతో ఈ నెల 8 వరకు ఛాలెంజ్ చేసే వెసులుబాటును కల్పించింది. ఒకవేళ అభ్యర్థులు లేవనెత్తిన సందేహాలు సరైనవే అయితే.. ఆన్సర్ కీని సవరించి తుది కీ విడుదల చేస్తారు. ఆ తర్వాత తుది ఫలితాలను ప్రకటిస్తారు. కాగా, ఈ పరీక్షకు 12,95,617 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 12,25,529 మంది హాజరయ్యారు.

**ఏపీ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదల.**

యూనివర్సిటీలు, డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, లెక్చరర్లుగా చేరాలనుకునే అభ్యర్థులకు తగిన అకడమిక్ అర్హతలతోపాటు, ఆయా సబ్జెక్టుల్లో లోతైన పరిజ్ఞానం ఉండాలి. అలాంటి అభ్యర్థుల ప్రతిభను, సబ్జెక్టు నైపుణ్యాన్ని అంచనా వేసేందుకు ఉద్దేశించిందే ఏపీ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (AP SET). ఈ పరీక్షను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 30 సబ్జెక్టుల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో సాధించిన స్కోర్ ఆధారంగా లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంలో ప్రాధాన్యం ఇస్తారు.

## AP SET- 2024

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్హత పరీక్ష (AP SET) 2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పరీక్ష రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 28న జరగనుంది. ఈ మేరకు ఆంధ్ర యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లకు అర్హత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతను ఆంధ్ర యూనివర్సిటీ చూస్తోంది. 30 సబ్జెక్టుల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇక.. ఈ పరీక్షకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ ఫిబ్రవరి 14 నుంచి ప్రారంభమవుతుంది. మార్చి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలను https://apset.net.in వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

**ఫిబ్రవరి 25వ తేదీనే గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష**

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల గ్రూప్-2 నోటిఫికేషన్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే.. ఈ ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష తేదీలో ఎలాంటి మార్పులేదని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగానే.. ఫిబ్రవరి 25వ తేదీనే గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ పరీక్షను ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు 4.83 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఎగ్జామ్ హాల్‌టికెట్లు ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఈ పరీక్ష కోసం 24 జిల్లా కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# NDA గ్రూప్-C సాయుధ దళాల్లో ఉద్యోగాలు

భారత సాయుధ దళాల జాయింట్ డిఫెన్స్ సర్వీస్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అయిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (NDA) తాజాగా పదో తరగతి, ఇంటర్ అర్హతతో గ్రూప్-C ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీచేసింది. అర్హులైన అభ్యర్థులు NDA అధికారిక పోర్టల్ nda.nic.in ను విజిట్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇప్పటికే అప్లికేషన్ ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి 16తో దరఖాస్తు గడువు ముగుస్తుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ క్యాడెట్స్‌కు ట్రైనింగ్ ఇస్తారు. మహారాష్ట్ర పూణేలోని ఖడక్ వాస్లాలో ఉన్న ఈ ఇన్‌స్టిట్యూట్.. ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రై-సర్వీస్ అకాడమీగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ తాజా రిక్రూట్‌మెంట్‌లో భాగంగా లోయర్ డివిజన్ క్లర్క్, స్టెనోగ్రాఫర్, డ్రాఫ్ట్స్‌మన్, కుక్,మల్టీ టాస్కింగ్ స్టాఫ్ వంటి పోస్టులు కలిపి మొత్తం 198ఖాళీలను భర్తీ చేయనుంది.

పోస్టుల వివరాలు

లోయర్ డివిజన్ క్లర్క్-16 పోస్టులు, స్టెనోగ్రాఫర్ GDE-II-1, డ్రాఫ్ట్స్‌మ్యాన్-2, సినిమా ప్రొజెక్షనిస్ట్ II-1, కుక్-14 పోస్టులు భర్తీ కానున్నాయి. కంపోజిటర్ కమ్ ప్రింటర్- 1, సివిల్ మోటార్ డ్రైవర్ (OG)-3, కార్పెంటర్-2,ఫైర్‌మెన్-2, టీఏ బేకర్ అండ్ కన్ఫెక్షనర్-1, టీఏ సైకిల్ రిపేరర్-2, టీఏ ప్రింటింగ్ మెషిన్ ఆపరేటర్-1, టీఏ బూట్ రిపేరర్-1, ఎంటీఎస్ ఆఫీస్ అండ్ ట్రెయినింగ్-151 పోస్టులను భర్తీ చేయనున్నారు.

**వయో పరిమితి:** NDA గ్రూప్-C రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 27 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వ్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**విద్యార్హత:** అభ్యర్థులు గుర్తింపు పొందిన బోర్డ్ నుంచి పదో తరగతి పాసై ఉండాలి. కొన్ని ఉద్యోగాలకు ఇంటర్ అర్హతగా ఉంటుంది.

**ఎంపిక ప్రక్రియ:** అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ రెండు దశల్లో ఉంటుంది. మొదట ఆన్‌లైన్ రాత పరీక్ష నిర్వహిస్తారు. రెండో దశలో స్కిల్ టెస్ట్ ఉంటుంది. రెండింటిలో అర్హత సాధించిన అభ్యర్థులకు పోస్టింగ్ లభిస్తుంది.

**అప్లికేషన్ ఫీజు:** దరఖాస్తుదారులు NDA గ్రూప్-C రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

**దరకాస్తు ఎలా..?**

ముందుగా NDA అధికారిక పోర్టల్ nda.nic.in ఓపెన్ చేయాలి. హోమ్‌పేజీలోకి వెళ్లి కిందికి స్క్రోల్ చేస్తూ 'న్యూస్ అండ్ ఈవెంట్స్' అనే సెక్షన్‌లో NDA గ్రూప్-C రిక్రూట్‌మెంట్-2024 అనే లింక్ క్లిక్ చేయాలి. నోటిఫికేషన్ వివరాలను పరిశీలించాలి. ఆ తర్వాత 'అప్లైనౌ'అనే ఆప్షన్ క్లిక్‌చేసి దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించాలి. ముందుగా పర్సనల్ వివరాలను ఎంటర్ చేసి రిజిస్టర్ అవ్వాలి. రిజిస్టర్ ఐడీతో లాగిన్ అయి అప్లికేషన్ ఫామ్ ఓపెన్ చేయాలి. ఫామ్‌లో అన్ని వివరాలను ఎంటర్ చేయాలి. అవసరమైన డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేసి అప్లికేషన్‌ను సబ్‌మిట్ చేయాలి.

**జీతభత్యాలు:** NDA గ్రూప్-C రిక్రూట్‌మెంట్‌లో ఎంపికయ్యే అభ్యర్థులకు జీతం నెలకు రూ. 18,000 నుంచి రూ. 63,200 మధ్య లభిస్తుంది.

వివరాలనుnda.nic.in వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 5 -11**

- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) రాజధాని అబుదాబిలో అతిపెద్ద హిందూ దేవాలయం ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు 27 ఎకరాల్లో ఏడు గాలి గోపురాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బీఏపీఎస్ ఆలయాన్ని ఈ నెల 14న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ దేవాలయం అరబ్ దేశాల్లోనేగాక మిడిల్ ఈస్ట్‌లోనే అతిపెద్ద దేవాలయంగా గుర్తింపు తెచ్చుకున్నది. దేవాలయ అధిపతి బ్రహ్మవిహారీదాస్ స్వామి ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ఠ జరుపుకుంటున్న ఈ అతిపెద్ద హిందూ దేవాలయం 18 నుంచి భక్తులకు అందుబాటులోకి రానున్నది
- వెయ్యి డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకునే మెటీరియల్‌ను కొరియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ పరిశోధకుల బృందం అభివృద్ధి చేసింది. విమాన యానం, అంతరిక్ష ప్రయోగాలు, సోలార్ ప్యానెల్ తయారీ.. తదితర వాటిల్లో కొత్త మెటీరియల్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. టంగ్‌స్టన్, నికెల్, టైటానియం నైట్రేడ్ లోహాలతో తయారైన ఈ కొత్త మెటీరియల్.. అత్యధిక వేడి, అతినీల లోహిత కిరణాల రేడియోషన్‌ను తట్టుకోగలదని పరిశోధకుల బృందం తెలిపింది.
- భారతీయులకు వీసా మినహాయింపు ఇచ్చే దేశాల జాబితాలో తాజాగా ఇరాన్ చేరింది.
- భారత్-మయన్మార్ మధ్య ఉన్న 1,643 కిలోమీటర్ల సరిహద్దులో కంచె ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు భారత హోం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.
- ఆఫ్రికన్ దేశం జాంబియా కలరా కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. వేలాది మంది ప్రజలు ఈ అతిసార వ్యాధి బారినపడ్డారు.
- ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. గడిచిన 12 నెలలలో భూభాగం అంతటా 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి.
- బ్రిటన్ రాజు చార్లెస్-3కి క్యాన్సర్ నిర్ధారణ అయ్యిందని బకింగ్ హాం ప్యాలెస్ వెల్లడించింది.
- ఆస్ట్రేలియా సెనేట్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి వ్యక్తిగా వరుణ్ ఘోష్ రికార్డు సృష్టించారు.
- ఈ ఏడాది మే 10 నాటికి తమ దేశంలోని భారత బలగాలను వెనక్కు పంపిస్తామని మాల్దీవులు అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు పేర్కొన్నారు.
- ప్రపంచంలోనే తొలి త్రీడీ ప్రింటెడ్ బ్రెయిన్ కణజాలాన్ని అమెరికా సైంటిస్టులు ఆవిష్కరించారు. ఇది మనిషి మెదడులోని సహజ కణజాలం లాగా పనిచేయగలదు.
- పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ చరిత్ర సృష్టించింది. గ్రామీ మ్యూజిక్ అవార్డుల్లో కొత్త చరిత్రను లిఖించింది. బెస్ట్ ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఆమె నాలుగోసారి కైవసం చేసుకున్నది. గ్రామీ అవార్డుల ప్రదానోత్సవంలో మిడ్‌నైట్స్ ఆల్బమ్‌కు ఆ అవార్డు దక్కింది.
- పాకిస్థాన్‌లో నేషనల్ అసెంబ్లీ, ప్రావిన్షియల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ రాలేదు. పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతు ఇస్తున్న స్వతంత్ర అభ్యర్థులు 93 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. నవాజ్ షరీఫ్ సారథ్యంలోని పాకిస్థాన్ ముస్లింలీగ్, నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ 75 సీట్లతో రెండో స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే పాక్ జనరల్ అసెంబ్లీలో 134 స్థానాల్లో మెజారిటీ అవసరం. మొత్తం 264 జనరల్ అసెంబ్లీ స్థానాల్లో పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ మద్దతుదారులు 93, ముస్లిం లీగ్-నవాజ్ పార్టీకి 75, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లు గెలుచుకున్నాయి.
- అమెరికాలో భారత సంతతికి చెందిన మరో వ్యక్తికి అరుదైన గౌరవం దక్కింది. న్యూయార్క్‌లోని తూర్పు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా భారతీయ మూలాలున్న సంకేత్ జయేశ్ బల్సారా నియమితులయ్యారు.
- ఉక్రెయిన్‌ను చర్చలకు రప్పించేలా చర్యలు చేపట్టాలని అమెరికాను రష్యా అధ్యక్షుడు పుతిన్ కోరారు.






- దక్షిణ గాజా నగరం రఫాలో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో 44మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.
- చిన్నారిపై లైంగిక దాడి జరిగిన కేసులో ఓ నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రతిపక్షాల విమర్శలతో ఆ దేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ తన పదవికి రాజీనామా చేశారు.
- అండర్-19 వరల్డ్‌కప్ క్రికెట్ ఫైనల్లో భారత్‌ను 79 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియావిశ్వవిజేతలుగా నిలిచింది.
- స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో మహిళల 50 కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ నిఖత్ మహిళల 66 కిలోల కేట గిరీలో భారత బాక్సర్ అరుంధతి , పురుషుల 48 కేజీలలో బరుణ్ సింగ్, రజత పతకాలు సాధించారు. పంగల్ 51 కిలోల పోరులో స్వర్ణ పతకం సాధించాడు. 57 కిలోల విభాగంలో సచిన్ పసిడి పతకం సాధించాడు.

## జాతీయం

**ఫిబ్రవరి 5 -11**

- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. వివాహం, విడాకులు, భూమి, ఆస్తి, వారసత్వానికి సంబంధించిన వాటితో పాటు సహ జీవనానికి రిజిస్ట్రేషన్ వంటి అంశాలను యూసీసీ బిల్లులో పొందుపరిచారు. గిరిజనులను ఈ బిల్లు నుంచి మినహాయించారు.
- కొన్ని వందల ఏండ్ల క్రితంనాటివిగా భావిస్తున్న శివ లింగం, విష్ణు విగ్రహం కర్ణాటక రాయచూర్ జిల్లాలో కృష్ణా నదిలో బయటపడ్డాయి.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్‌కు లోక్‌సభ మూజవాణి ఓటుతో ఆమోదించింది
- ఎన్సీపీ అధినేత శరద్ పవార్ పార్టీ పేరు మారింది. ఇక నుంచి తమ పార్టీ పేరును 'ఎన్సీపీ- శరద్‌చంద్ర పవార్'గా మారుస్తున్నట్టు ఆయన తెలిపారు.
- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- 'భారత్ రైస్' బ్రాండ్ పేరుతో బియ్యం అమ్మకాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సబ్సిడీ రేటులో కిలో రూ.29 ధరకు ఈ బియ్యం విక్రయిస్తారు.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తు శాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముర్ము మెట్రో రైలులో ప్రయాణించడం ఇదే తొలిసారి.



- కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకు రూపొందించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు -2024ను లోక్‌సభ ఆమోదించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీన్ని సభలో ప్రవేశ పెట్టారు. మెరిట్ విద్యార్థులు, అభ్యర్థుల ప్రయోజనాలను రక్షించేందుకు ఉద్దేశించిన బిల్లుగా దీన్ని అభివర్ణించారు. పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు, కోటి రూపాయల దాకా జరిమానా విధిస్తారు. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ లాంటి పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు కూడా ఈ చట్టం వర్తిస్తుంది.
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- జార్కండ్ అసెంబ్లీలో నిర్వహించిన బలపరీక్షలో సీఎం చంపయీ సొరేన్ నేతృత్వంలోని జేఎంఎం కూటమి ప్రభుత్వం నెగ్గింది.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- ట్రయల్ కోర్టులను 'ఇన్‌ఫీరియర్ కోర్టులు' అని పిలవడం మానాలని సుప్రీంకోర్టు తన రిజిస్ట్రీ విభాగాన్ని ఆదేశించింది.
- మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీ ఇవ్వబోమని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు.
- జాతీయ రహదారులపై టోల్ వసూలు కోసం ఇప్పుడున్న ఫాస్టాగ్ విధానాన్ని మార్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఫాస్టాగ్ స్థానంలో జీపీఎస్ ఆధారిత టోల్ వసూలు పద్ధతిని దశలవారీగా ప్రవేశపెట్టే యోచనలో ఉన్నట్టు కేంద్రం తెలిపింది.
- అయోధ్య రామ మందిరం సాంస్కృతిక పునరుజ్జీవనానికి చిహ్నంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా చెప్పారు
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300 కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు) స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## రాష్ట్రీయం

- ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు (హారిజాంటల్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- తెలంగాణ రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 3,30,37,113 ఓటర్లు ఉండగా వారిలో 1.64 కోట్ల మంది పురుషులు, 1.65 కోట్ల మంది మహిళలు ఉన్నారు. 7,19,104 మంది ఓటర్లను కొత్తగా చేర్చినట్టు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు.
- అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా శేరిలింగంపల్లి మరోమారు టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఇక్కడ మొత్తం 7,47,726మంది ఓటర్లు ఉన్నారు. 7,12,868 ఓటర్లతో కుత్బుల్లాపూర్, 7,12,868 మంది ఓటర్లతో మేడ్చల్ వరుసగా రెండుమూడు స్థానాల్లో నిలిచాయి. ఆ తర్వాత వరుసగా ఎల్బీనగర్ (6,00, 500), రాజేంద్రనగర్ (5,99, 678) నిలిచాయి. అతి తక్కువగా భద్రాచలంలో 1,51,940 మంది ఓటర్లు ఉండగా, అశ్వారావుపేటలో 1,58,274, బెల్లంపల్లిలో 1,75,508, చెన్నూరులో 1,93,379, మంది ఓటర్లు ఉన్నారు.



- ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో పుష్యమాసంలో వచ్చే అమావాస్య రోజు అర్ధరాత్రి నిర్వహించే నాగోబా మహాజాతరకు సర్వంసిద్ధమైంది.
- వైద్యవిద్యకు సంబంధించి నాలుగు కళాశాలలు కొడంగల్‌కు మంజూరయ్యాయి. మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీల ప్రారంభానికి అవసరమైన పాలనపరమైన అనుమ తులకు సర్కారు అనుమతి ఇచ్చింది.
- స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్‌గా పోటీపడ్డ తెలంగాణ స్టార్ నిఖత్ జరీన్ ఈసారి రజత పతకంతో సరిపెట్టుకుంది. మహిళల 50 కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ నిఖత్ 2-3తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 20 ఏళ్ల సబీనా బొబొకులోవా చేతిలో ఓటమి చవిచూసింది.
- దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని కాజీపేట, గుత్తి లోకో షెడ్లకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఎలక్ట్రిక్ లోకోల నిర్వహణలో ఈ రెండు లోకోషెడ్లు అత్యుత్తమ పనితీరు కనపరిచాయి.
- పంట పొలాల నుంచి వెలువడుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల (జీహెచ్‌జీ) పరిమాణాన్ని కొలిచేందుకు హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ ఓ కొలమానినిని రూపొందించింది.
- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి సంచరిస్తున్నదని గుర్తించారు.
- కర్ణాటక సంగీత పితామహులు పురందరదాసుల ఆరా ధనా మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా జరిగాయి.
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86, 389 కోట్లతో ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ.2,30,110కోట్లు రెవెన్యూ వ్యయం, రూ.30,530 కోట్ల మూలధన వ్యయంగా పేర్కొంది. రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటు ఉన్నట్లు తెలిపింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.51శాతం ద్రవ్య లోటు, జీఎస్ డీపీలో రెవెన్యూలోటు 1.56 శాతంగా ఉంది.

